RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,215 | పేజీలు -12 | ఆదివారం - 30 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-



## గత ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిడులు జరిగాయి

ఓ మాజీ మంత్రి కోడలిని మతం మారమన్నారు: సీఎం చంద్రబాబు

ఈ విషయాన్ని ఆమెనే స్వయంగా బయటపెట్టారని చంద్రబాబు వెల్లడి

బయటకు హిందువులుగా నటిస్తూ ఇంట్లో మత మార్పిడులు చేశారని విమర్శ

దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని గత పాలనపై ఫైర్

ఇటీవల మీడియా ముందుకు వచ్చిన జోగి రమేశ్ కోడలు మేఘన

2లో

## నేడు జూబ్లీహిల్స్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు



### ఇవి ఖరీదైన ఎన్నికలు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 30న జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో పోలింగ్ జరగనుంది. బొల్లినేని రవీంద్రనాథ్, బొల్లినేని శీనయ్య ప్యానెళ్ళు గట్టిగా పోటీ పడుతున్నారు. మొత్తం 4039 ఓట్లు ఉన్న ఈ సొసైటీ ఆసియాలోనే బెస్ట్ ఎలైట్ సొసైటీగా పేరొందింది. 1160 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాలనీ ఉండగా 80 శాతం నివాసితులు కోటీశ్వరులుగా నమోదై ఉన్నారు.

2లో

# ఉమ్మడి ఏపీకిచ్చిన 811 టీఎంసీలపైనే ప్రధాన దృష్టి

## వరద నీటిపై స్పష్టత ఉండాలి బలమైన వాదనలు వినిపించండి

★ కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట మన అవసరాలు చెప్పండి

★ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

★ అంతర్రాష్ట్ర జల వివాదాలు, సుప్రీంకోర్టులో కేసులపై చర్చ



హైదరాబాద్: వరద నీటిపై కూడా స్పష్టత ఉండాలని, కృష్ణాపై ఉన్న మూడు ప్రాజెక్టులు నిండి పైనుంచి ప్రవహించినపుడే వరద నీరని, అయితే వరద నీటిమీద ఆధారపడి చేపట్టిన ప్రాజెక్టులకు వరద రాకుండానే నీటిని తీసుకోవడాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. మల్యాల, ముచ్చుమర్రి నుంచి ఆంధ్రప్రదేశ్ నీటిని తీసుకోవడంవల్ల విద్యుదుత్పత్తిపై ప్రభావం పడుతుందని, వరద లేకుండానే ఆంధ్రప్రదేశ్ మళ్లించినపుడు

మిగతా 2 లో

## సర్ పై ఎన్నికల సంఘానికి రేవంత్ రెడ్డి లేఖ

### తుది ఓటర్ల జాబితా గడువునూ పెంచాలి

- ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువులు పొడిగించాలి
- ఓటర్లు నోటీసులకు స్పందించేందుకు ఓటర్లకు సమయం ఇవ్వాలి
- ఓటర్ల జాబితాలో అర్హుల ఓట్లు తొలగిపోకుండా చూడాల్సిన అవకాశం ఉంది




హైదరాబాద్: సర్ ప్రక్రియపై కేంద్రఎన్నికల సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి (శనివారం) లేఖ రాశారు. ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు,

మిగతా 2 లో




2లో

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు

మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరు

## తెలంగాణలో అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర..

# ఇంటర్ అర్హతతో 15,982 పోస్టుల భర్తీ

### సెప్టెంబర్ నాటికి నియామకాలు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం

- ఇంటర్ పాసైన వారు అర్హులు, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక
- ఎంపికలో ఇంటర్ మార్కులకు 70 శాతం వెయిటేజీ
- రెండు జోన్ల పరిధిలో టీచర్లు, ఆయాల పోస్టుల భర్తీ




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం 15,982 పోస్టులను సెప్టెంబర్ నెలలోగా భర్తీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

మిగతా 2 లో



2లో

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

సెప్టెంబర్ 2 వరకు వర్షాల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వెల్లడి

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

# పదోసారి సవాల్ చేస్తున్నా.. డేట్-టైమ్-ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్..

### ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియని అజ్ఞాని జగన్

#### చర్చకు నేను రెడీ

- సార్వత్రిక ఎన్నికల కన్నా 2 శాతం ఎక్కువ ఓట్లతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమా
- జగన్ తప్పుడు పనుల వల్లే వైసీపీ నేతలు జైళ్లకు వెళుతున్నారని ఆరోపణ
- మరో మూడుసార్లు గెలిస్తేనే రాష్ట్రం గాడిన పడుతుందని వ్యాఖ్య



అమరావతి: "జగన్.. నీకు పదోసారి సవాల్ విసురుతున్నా. డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్. పులివెందులకు రమ్మన్నా వస్తా, తాడేపల్లిలోని నీ కొంపకు రమ్మన్నా వస్తా. చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా?

మిగతా 2 లో

## తెలుగు భాష, లిపిని భావితరాలకు

# సజీవంగా అందించాలి

- డిజిటల్ యుగంలో పిల్లలకు తెలుగు రాయడం నేర్పించాలని సూచన
- తెలుగు నేర్పించే 'కూల్‌ఫబెట్స్' యాప్ రూపకర్తలను ప్రత్యేకంగా అభినందించిన సీఎం
- ఏఐ టెక్నాలజీతో చేతిరాతను మెరుగుపరిచేలా యాప్ రూపకల్పనపై హర్షం




అమరావతి: 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మన తెలుగు భాష గొప్పదనాన్ని భావితరాలకు సజీవంగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

మిగతా 2 లో

# ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం.. రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు

### అల్లూరి జిల్లాలో ఆరోగ్య రథాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

★ రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' కార్యక్రమం అమలుకు నిర్ణయం

★ మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం సెల్ టవర్ల ఏర్పాటు

★ ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం



అమరావతి: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఒక పటిష్ఠమైన వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు అరకులోయ మండలం గన్నెలలో ఆయన పర్యటించి, పలు 'ఆరోగ్య రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి

మిగతా 2 లో



2లో

## గత ప్రభుత్వానికి నరకడం తప్ప నాటే ఆలోచనే రాలేదు: ఏపీ గ్రీన్ కమిటీ చైర్మన్ నాగబాబు

తమది నాటే సంస్కృతే కానీ, నరికేది కాదని స్పష్టం

మంగళగిరి అరణ్యారామంలో రావి-వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు

హరితాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యమని పిలుపు

రూ.24 కోట్లతో నిర్మించనున్న అరణ్యారామం భవన డిజైన్ల పరిశీలన

అమరావతి: ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జనసేన

## ఏ క్షణంలోనైనా బద్దలవ్వొచ్చు.. నేపాల్‌కు చైనా మరోసారి హెచ్చరిక

ఢిల్లీ: నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో హిమనీనదం కూలిపోవడంతో ఏర్పడిన కృత్రిమ సరస్సు (బ్యారియర్ లేక్) ఏ క్షణంలోనైనా బద్దలయ్యే ప్రమాదం ఉందని చైనా అధికారులు నేపాల్‌ను మరోసారి హెచ్చరించారు. ఈ సరస్సు గట్టు తెగితే భారీగా వరద నీరు దిగువ ప్రాంతాలకు ప్రవహించే అవకాశం ఉందని అప్రమత్తం చేశారు. అయితే, తాజా అంచనాల ప్రకారం తక్షణ ముప్పు కాస్త తగ్గిందని, పరిస్థితి కొంత అదుపులోకి వచ్చిందని కూడా వారు వెల్లడించారు. బుధవారం అత్యంత ఎత్తులో ఉన్న ఒక హిమనీనదం విస్ఫోటనం చెందడంతో ఈ ప్రళయం సంభవించింది. ఈ దుర్ఘటనలో భారీగా రాళ్లు, మంచు, బురద కొట్టుకువచ్చి నదీ ప్రవాహానికి అడ్డుకట్ట వేయడంతో ఈ సహజ ఆనకట్ట ఏర్పడింది. దీనివల్ల గైరాంగ్ సరిహద్దు క్రాసింగ్, భోటే కోశి, త్రిశూలి నదీ వ్యవస్థల పరిధిలోని ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో నేపాల్ విదేశాంగ శాఖకు చైనా అధికారులు ఒక సందేశం పంపారు. సరస్సులోని నీటి రంగు క్రమంగా ముదురు రంగులోకి మారుతోందని, ఇది ఆనకట్ట ఏ క్షణంలోనైనా బద్దలవడానికి సంకేతం కావచ్చని పేర్కొన్నారు. శుక్రవారం నాటికి సరస్సులో సుమారు 2.5 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు చేరిందని అంచనా వేశారు. ఒకవేళ ఆనకట్ట పాక్షికంగా బద్దలైతే, సెకనుకు 500 క్యూబిక్ మీటర్ల వేగంతో ప్రవాహం ఉండవచ్చని, ఇది నది గట్లకే పరిమితం అవుతుందని తెలిపారు. అయితే, ఆ తర్వాత చైనా అధికారులు మరో తాజా సమాచారం అందించారు. సరస్సు ఉపరితల వైశాల్యం తగ్గిందని, దీంతో వరద ముప్పు కాస్త తగ్గిందని వారు స్పష్టం చేశారు. ఈ అంచనాతో తాత్కాలికంగా నిలిపివేసిన సహాయక చర్యలను పునఃప్రారంభించారు. అధికారులు డ్రోన్లు, శాటిలైట్ల సహాయంతో పరిస్థితిని నిరంతరం గమనిస్తున్నారు. దీనికి ఎగువన మరో పెద్ద నీటి వనరును కూడా గుర్తించి, దాని కదలికలను కూడా పర్యవేక్షిస్తున్నారు. ఈ విపత్తు కారణంగా సరిహద్దుకు ఇరువైపులా వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వెయ్యి మందికి పైగా గల్లంతయ్యారు. మృతుల్లో చాలా మంది విదేశీయులు కూడా ఉన్నారు. ప్రతికూల వాతావరణం, మళ్లీ వరదలు రావచ్చన్న ఆందోళనల మధ్య సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

## రూ.22,000 కోట్ల అప్పు.. అయినా తగ్గను, మళ్లీ పైకి లేస్తా

ఢిల్లీ: ఒకప్పుడు దేశ మీడియా రంగాన్ని శాసించిన ఎస్సెల్ గ్రూప్ ఛైర్మన్ సుభాష్ చంద్ర, తాను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దాదాపు రూ.22,006 కోట్ల రుణాలకు గాను కేవలం రూ.6.5 కోట్లు చెల్లించేలా నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఆమోదించిన రుణ పరిష్కార ప్రణాళిక నేపథ్యంలో ఆయన ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. రుణదాతలకు దాదాపు 99.97 శాతం నష్టం వాటిల్లుతున్న ఈ తరుణంలో, తన భవిష్యత్ ప్రణాళికలను ఆయన ధైర్యంగా ప్రకటించారు. "నేను సర్వస్వం కోల్పోయిన వ్యక్తిగా మాట్లాడటం లేదు. నా దగ్గర మిగిలిన చివరి రూ.6.5 కోట్లు కూడా ఆమోదించిన ప్లాన్ ప్రకారమే చెల్లించాల్సి ఉంటుంది. నాకు ఒక చిన్న ఇల్లు ఉంది, దానిని అద్దెకిచ్చి వచ్చే ఆదాయంతోనే నా ఖర్చులు వెళ్లదీస్తున్నాను. నాకేమీ పశ్చాత్తాపం లేదు. నేను మళ్లీ సంపాదిస్తాను. నేను ఒక మార్గదర్శకుడిని. కొత్త విషయాలను ఎలా ప్రారంభించాలో నాకు తెలుసు, ఆ పని కొనసాగిస్తాను" అని 75 ఏళ్ల సుభాష్ చంద్ర తన వీడియో సందేశంలో వివరించారు. ఎస్సెల్ గ్రూప్ ఛైర్మన్‌గా మీడియా నుంచి మౌలిక సదుపాయాలు, అమ్యూజ్‌మెంట్ పార్కుల వరకు ఆయన వ్యాపార సామ్రాజ్యం విస్తరించింది. ఇప్పుడు తన తదుపరి ప్రణాళికల గురించి మాట్లాడుతూ, స్విట్జర్లాండ్‌లో కొత్త పని చేయనున్నట్లు తెలిపారు. "ప్రస్తుతం, స్విట్జర్లాండ్‌లో ఇన్వెస్ట్‌మెంట్ రంగంలో పనిచేసే నా స్నేహితులతో కలిసి పనిచేయాలని ఆలోచిస్తున్నాను. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఒకటి రెండు వారాల్లో వెల్లడిస్తాను. అలాగే, కొన్ని స్టార్టప్‌లను ముందుకు నడిపించేందుకు నా కుటుంబం నుంచి రూ.2-4 కోట్ల వరకు అప్పు తీసుకునే అవకాశం కూడా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఎన్‌సీఎల్‌టీ ఆమోదించిన ప్రణాళిక ప్రకారం, రుణదాతలు క్లెయిమ్ చేసిన రూ.22,006.57 కోట్లకు బదులుగా కేవలం రూ.6.5 కోట్లు మాత్రమే పంపిణీకి అందుబాటులో ఉంటాయి. ఇది రుణదాతలకు భారీ నష్టాన్ని మిగిల్చినప్పటికీ, సుభాష్ చంద్ర మాత్రం ఆత్మవిశ్వాసంతో కొత్త ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించడం గమనార్హం.

## గత ప్రభుత్వానికి నరకడం తప్ప నాటే ఆలోచనే రాలేదు: ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్ నాగబాబు

అమరావతి: ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు, గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వానికి చెట్లు నరకడం తప్ప, నాటాలనే ఆలోచన రాలేదని, తమది నరికే సంస్కృతి కాదని, నాటే సంస్కృతి అని స్పష్టం చేశారు. హరితాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో నిర్వహించిన 'అశ్వత్థ నారాయణ వివాహం' కార్యక్రమంలో నాగబాబు తన అర్ధాంగి పద్మజతో కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఆయన దంపతులు రావి-వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. అడవుల నరికివేత, విచక్షణారహిత మైనింగ్ వంటి చర్యలతో మనమే భూమాతను గాయపరుస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు తనకు ఒకేరకమైన ఆలోచనలు ఉన్నాయని నాగబాబు తెలిపారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉమ్మడి సంకల్పమే తమను ఒకే వేదికపైకి తెచ్చిందని అన్నారు. భారతీయ సంప్రదాయంలో రావి, వేప చెట్లకు విశిష్ట స్థానం ఉందని, వాటిని కలిపి నాటడం వల్ల జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అనంతరం, రూ.24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు ఆయనకు వివరించారు. ఈ నిర్మాణం కోసం తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను నరికివేయకుండా, వేరేచోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేయడంపై ఆయన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ నాగేశ్వరరావు, డీఎఫ్‌ఓ హిమశైలజ తదితర అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

ఢిల్లీ: బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని... చెట్లు, భారీ విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడ వద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయాల్లో వాహనదారులు ప్రయాణాల్లో వేగాన్ని తగ్గించి జాగరూకతతో వాహనాలు నడపాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

హైదరాబాద్: తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ schooledu.telangana.gov.in సందర్శించాలని విద్యాశాఖ సూచించింది.

## సర్ పై ఎన్నికల సంఘానికి రేవంత్ రెడ్డి లేఖ

గస్టు 3న సర్వే పూర్తి కాగానే ఓటరు డ్రాఫ్ట్ జాబితా ఆగస్టు 10న ప్రచురించనున్నట్లు అని తెలిపింది

హైదరాబాద్: సర్ ప్రక్రియపై కేంద్రఎన్నికల సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి ( శనివారం) లేఖ రాశారు. ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువులు పొడిగించాలని కోరారు. మరో నాలుగు వారాల పాటు ఈ గడువును పెంచాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వాటితో పాటు తుది ఓటర్ల జాబితా గడువునూ పెంచాలని కోరారు. 73.39 లక్షల ఓటర్ల ఎంట్రీలు సర్ జాబితాలోకి వెళ్లాయని దీంతో తాత్కాలికంగా వెళ్లిన వారిని సైతం శాశ్వతంగా తరలివెళ్లినట్లు పరిగణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు నోటీసులకు స్పందించేందుకు ఓటర్లకు సమయం ఇవ్వాలని సూచించారు. ఓటర్ల జాబితాలో అర్హుల ఓట్లు తొలిగిపోకుండా చూడాల్సిన అవకాశం ఉందని ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. కాగా రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువును ఇదివరకే కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఎస్ఐఆర్ ప్రక్రియను ఆగస్టు మూడు వరకూ పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఆగస్టు 3న సర్వే పూర్తి కాగానే ఓటరు డ్రాఫ్ట్ జాబితా ఆగస్టు 10న ప్రచురించనున్నట్లు అని తెలిపింది. అభ్యంతరాల స్వీకరణ ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకూ గడువుగా పేర్కొంది. చివరగా అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించించనుంది. ఈ నేపథ్యంలో మరోసారి గడువు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

## ఉమ్మడి ఏపీకిచ్చిన 811 టీఎంసీలపైనే ప్రధాన దృష్టి

వరద లేకుండానే ఆంధ్రప్రదేశ్ మళ్లించినపుడు కోల్పోయే విద్యుత్తుకు పరిహారం కోరే అంశాన్ని, దీనిని ట్రైబ్యునల్ దృష్టికి తీసుకెళ్లడం గురించి ఆలోచించాలని న్యాయవాద బృందానికి, ఇంజినీర్లకు సీఎం సూచించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 2014 కంటే ముందు మంజూరైన ప్రాజెక్టుల వివరాలన్నీ తయారు చేయాలని ఇంజినీర్లను సీఎం ఆదేశించారు. తెలంగాణకు జరిగిన అన్యాయం, బేసిన్ పరిధిని పరిగణనలోకి తీసుకొని నీటిని పంపిణీ చేయమని గట్టిగా కోరడం, కృష్ణా ట్రైబ్యునల్-1, కృష్ణా ట్రైబ్యునల్-2 కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1050 టీఎంసీలు, పోలవరం ద్వారా తరలించే 45 టీఎంసీల్లో 71 శాతం వాటా కోరాలని, ఆంధ్రప్రదేశ్ బేసిన్ బయటి ప్రాజెక్టులకే 325 టీఎంసీలు మళ్లిస్తుందని, బేసిన్‌లోని ప్రాజెక్టులకే ఎక్కువ నీటిని కేటాయించాలని, పంట నీటి అవసరాలను శాస్త్రీయంగా అంచనా వేసి ట్రైబ్యునల్ దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. టీఓఆర్‌ను సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ దాఖలు చేసిన కేసు, కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించాలని ఏపీ దాఖలు చేసిన కేసు, కృష్ణా ట్రైబ్యునల్-2ను నోటిఫై చేయాలని వేసిన కేసులు, కర్ణాటకలోని అప్పర్ భద్ర, అప్పర్‌తుంగ ప్రాజెక్టులకు అనుమతులివ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన కేసు, పోలవరం-నల్లమలసాగర్/బనకచెర్ల నీటిమళ్లింపును వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన కేసుల గురించి ముఖ్యమంత్రి, మంత్రి న్యాయవాదులు, అధికారులతో వివరంగా చర్చించారు.

కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట మన అవసరాలు చెప్పండి

కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట తెలంగాణ నీటి అవసరాలకు తగ్గట్లుగా బలమైన వాదనలు వినిపించాలని, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై ఎక్కువ దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలోని కరవు, ఫ్లోరైడ్, వెనకబడిన ప్రాంతాల్లో ప్రజల సాగు, తాగునీటి అవసరాలను ఆధారాలతో చూపి వాదించాలని కోరారు. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన 811 టీఎంసీలపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని, తర్వాత కృష్ణా ట్రైబ్యునల్-2 కేటాయించిన నీటిపై కసరత్తు ముమ్మరం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలు, కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట వాదనలు, సుప్రీంకోర్టులో కేసులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలిలా ఉన్నాయి. మొదట ట్రైబ్యునల్ ఎదుట వాదనలు, సుప్రీంకోర్టులో కేసులు, ప్రస్తుత పరిస్థితి గురించి సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వివరించారు. పునర్విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు, తక్కువ నీటి లభ్యత ఉన్నప్పుడు వినియోగం, తర్వాత మొత్తం కేటాయింపుపై విచారణకు కేంద్రం జారీ చేసిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్), దీనిపై ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసు, బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ 65 శాతం నీటి లభ్యత ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన కేటాయింపులు, దీనిపై సుప్రీంకోర్టులో కేసు కారణంగా తీర్పు నోటిఫై కాకపోవడం గురించి చెప్పారు.

### సెప్టెంబరు 16-18 వరకు తెలంగాణ వాదనలు

2023 అక్టోబరు 6న కేంద్రం జారీ చేసిన తదుపరి టీఓఆర్ ప్రకారం తుది వాదనలు జరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ వాదనలు ఆగస్టు 13న ముగియగా, తెలంగాణ తరఫున రిజాయిండర్ వాదనలు 14న జరిగాయని, సెప్టెంబరు 16-18 వరకు జరిగే ట్రైబ్యునల్ సమావేశాల్లో తెలంగాణ తదుపరి వాదనలు వినిపించాల్సి ఉందని న్యాయవాదులు వివరించారు. బచావత్ ట్రైబ్యునల్ 811 టీఎంసీలు కేటాయించగా.. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ 65 శాతం, సరాసరి నీటి లభ్యతతో చేసిన కేటాయింపులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1050 టీఎంసీలున్నాయి. అయితే బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ తీర్పును ఇంకా నోటిఫై చేయనందున మొదట బచావత్ కేటాయించిన 811 టీఎంసీల్లో ఎక్కువ వాటా, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై దృష్టి కేంద్రీకరించాలని న్యాయవాదుల బృందానికి, అంతర్రాష్ట్ర జల వనరుల విభాగం ఇంజినీర్లకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ కేటాయింపులను మనం వ్యతిరేకించి సుప్రీంకోర్టుకు వెళ్తే, అమలు చేయాలని కర్ణాటక కోరుతుందని, ప్రస్తుత లక్ష్యం 811 టీఎంసీలేనని స్పష్టం చేశారు. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ తీర్పు అమలైతే కృష్ణా నదీ యాజమాన్యబోర్డు మనుగడ కూడా ఉండదని, ట్రైబ్యునల్ సిఫార్సు చేసిన పర్యవేక్షణ బోర్డు ఉంటుందని, దీనిని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

## పదోసారి సవాల్ చేస్తున్నా.. డేట్-టైమ్-ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్..

అమరావతి: "జగన్.. నీకు పదోసారి సవాల్ విసురుతున్నా. డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్. పులివెందులకు రమ్మన్నా వస్తా, తాడేపల్లిలోని నీ కొంపకు రమ్మన్నా వస్తా. చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా? ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని నువ్వు నాకు నీతులు చెబుతావా?" అంటూ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ లాంటి చేతకాని నాయకుడిని తాను ఎన్నడూ చూడలేదని, ఆయనకు నిజం చెబితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం ఉందని ఎద్దేవా చేశారు.

డీఎస్సీ, వెలిగొండపై ఘాటు విమర్శలు

గత ప్రభుత్వంలో డీఎస్సీపై 150 కేసులు వేయించినా, తాము విజయవంతంగా పూర్తిచేసి ఉద్యోగాలు ఇచ్చామని లోకేశ్ గుర్తుచేశారు. "అది మా చిత్తశుద్ధి. మీరు నిర్వహించిన గ్రూప్-1 అవకతవకలపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరుగుతోంది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానమే చెప్పింది. ఈ ఏడాది మాత్రమే కాదు, రాబోయే మూడేళ్లు కూడా డీఎస్సీ నిర్వహిస్తాం. జగన్ వాళ్ల తాత వచ్చినా మమ్మల్ని అడ్డుకోలేరు" అని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది చంద్రబాబేనని, త్వరలో పూర్తి చేసి ప్రారంభించేది కూడా చంద్రబాబేనని అన్నారు. పనులు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని, ఇప్పుడు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పనులు పూర్తి చేస్తుంటే క్రెడిట్ చోరీ అంటున్నారని మండిపడ్డారు.

స్థానిక ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యం

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "అందరం కలిసికట్టుగా పనిచేస్తే సార్వత్రిక ఎన్నికల కంటే 2 శాతం అదనపు ఓట్లతో ఘన విజయం సాధిస్తాం. కార్యకర్తలు నా చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరగండి. పదవులు ఇచ్చే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు. మై టీడీపీ యాప్ ద్వారా 4 లక్షల మంది నాయకులను పర్యవేక్షిస్తున్నామని, పార్టీ కార్యక్రమాలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఒంగోలు పోతురాజు కాల్వ, నల్లకాలువల అభివృద్ధికి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలకు దూరం అవుతామని హితవు పలికారు.

### మరో మూడుసార్లు గెలవాలి

రాష్ట్రాన్ని పూర్తిగా గాడిలో పెట్టాలంటే కనీసం మరో మూడుసార్లు వరుసగా టీడీపీ కూటమి గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. "గత ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో కలిసి 94 శాతం సీట్లు గెలిచాం. మన ఐక్యత ఇలాగే కొనసాగాలి. సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు పోస్టులు పెట్టుకుంటే రాష్ట్రమే నష్టపోతుంది" అని అన్నారు. తనపై గత ప్రభుత్వం 23 తప్పుడు కేసులు పెట్టిందని, వాటిలో అటెంప్ట్ మర్డర్, ఎస్సీ, ఎస్టీ కేసులు కూడా ఉన్నాయని గుర్తుచేశారు. తాను జగన్‌లా కంచుకోటలో పోటీ చేయలేదని, 40 ఏళ్లలో గెలవని మంగళగిరిలో 91 వేల మెజారిటీతో గెలవడం తన సత్తా అని అన్నారు.

### జగన్ తప్పులకు వైసీపీ నేతల బలి

జగన్ చేసిన తప్పుడు పనుల వల్లే కొందరు వైసీపీ నాయకులు ఈరోజు జైళ్లకు వెళుతున్నారని, ఇప్పుడు వారంతా కులం కార్డు వాడుతున్నారని లోకేశ్ ఆరోపించారు. బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 17 వేల మందికి పదవులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అమర్‌నాథ్ గౌడ్, నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య హత్యలను ప్రస్తావిస్తూ వైసీపీ పాలనలో అరాచకాలు పెరిగాయన్నారు. మాజీ మంత్రులు సీదిరి అప్పలరాజు, కారుమూరి నాగేశ్వరరావుల ఉదంతాలను ఉటంకిస్తూ.. వారు చేసిన తప్పుల వల్లే చట్టపరమైన చిక్కుల్లో పడ్డారని, దీనికి ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రం ప్రస్తుతం కఠిన పరిస్థితుల్లో ఉందని, రూపాయి ఆదాయంలో 94 పైసలు జీతాలకే పోతోందని, అయినా చంద్రబాబు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని లోకేశ్ తెలిపారు.

## ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం.. రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు: సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఒక పటిష్ఠమైన వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు అరకులోయ మండలం గన్నెలలో ఆయన పర్యటించి, పలు 'ఆరోగ్య రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కొండ ప్రాంతాల్లోని ప్రజలు వైద్యం కోసం కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించాల్సిన దుస్థితి ఉండకూడదన్నదే తన సంకల్పమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'సంజీవని' కార్యక్రమాన్ని రూపొందించామని, దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సేవలతో పాటు కనెక్టివిటీకి కూడా తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యను పరిష్కరించేందుకు సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తంలోనే అల్లూరి సీతారామరాజు ఈ ప్రాంత గిరిజనులకు ఆయుర్వేద వైద్యం అందించారని గుర్తుచేశారు. ఆ మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకే భోగాపురంలో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. గిరిజన బిడ్డలు థింసా నృత్యంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## గత ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిడులు జరిగాయి

అమరావతి: గత ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిడులు జరిగాయని, దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఓ మాజీ మంత్రి ఇంట్లోనే మత మార్పిడికి ఒత్తిడి జరిగిందని, ఆయన కోడలే ఈ విషయాన్ని బయటపెట్టిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అరకు పర్యటనలో 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఒక మాజీ మంత్రి కోడలు బయటకు వచ్చి, తనను ఇంట్లో మతం మారమని ఒత్తిడి చేస్తే తాను గట్టిగా నిరాకరించానని చెప్పింది. బయట హిందువులుగా చలామణి అవుతూ ఇంట్లో ఇలాంటి పనులు చేశారు. ఇది చాలా తప్పు. విశ్వాసం అనేది వ్యక్తిగతం, కానీ దాన్ని ఇతరులపై బలవంతంగా రుద్దడం దుర్మార్గం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత పాలనలో జరిగిన కొన్ని ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరిగాయని, ఆ పార్టీలో ఉండాలంటే మతమే ఒక కనీస అర్హతగా మార్చే పరిస్థితి తీసుకొచ్చారని చంద్రబాబు ఆరోపించారు. బలవంతపు మత మార్పిడులు మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఇటువంటి చర్యల వల్లే ప్రజలు గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఇటీవల మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ కోడలు మేఘన మీడియా ముందుకు వచ్చి సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## తెలుగు భాష, లిపిని భావితరాలకు సజీవంగా అందించాలి

అమరావతి: 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మన తెలుగు భాష గొప్పదనాన్ని భావితరాలకు సజీవంగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాటల్లోనే కాదు, అక్షరాల్లోనూ తెలుగు భాష వైభవం తరతరాలకు నిలవాలని ఆయన ఆకాంక్షించారు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు తెలుగు చదవడం, రాయడంపై ఆసక్తి పెంచాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను పంచుకున్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో అక్షరంపై మమకారం, భాషపై అభిమానం పెంచితేనే మన తెలుగు లిపి భవిష్యత్తులోనూ వెలుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విడుదలైన 'కూల్‌ఫబెట్స్' యాప్‌ను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆటపాటల ద్వారా పిల్లలకు తెలుగుతో పాటు ఇతర భారతీయ భాషలను చదవడం, రాయడం నేర్పించే ఈ యాప్‌ను రూపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ యాప్ రూపకర్తలైన కొల్లు రంజిత్, వెంకట్ ఏలేటితో పాటు వారి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ యాప్‌లో వినియోగించిన సాంకేతికతను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ సహాయంతో పిల్లల చేతిరాతను పరిశీలించి, దాన్ని మెరుగుపరచడానికి అవసరమైన మార్గదర్శకత్వం అందించేలా యాప్‌ను తీర్చిదిద్దడంపై హర్షం వ్యక్తం చేశారు. సాంకేతికత మన భాషను దూరం చేయకూడదని, దానికి మరింత చేరువ చేసే సాధనంగా మారాలని సూచించారు. "మన భాష, మన లిపి, మన సంస్కృతే మన తెలుగు జాతికి అసలైన గుర్తింపు. తేనెలొలికే మన తెలుగు భాష, భావితరాల్లోనూ చిరస్థాయిగా వెలుగొందాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తన పోస్టులో ఆకాంక్షించారు. సాంకేతికతను భాషాభివృద్ధికి వాడుకోవాలన్న ఆయన పిలుపుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## నేడు జూబ్లీహిల్స్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 30న జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో పోలింగ్ జరగనుంది. బొల్లినేని రవీంద్రనాథ్, బొల్లినేని శీనయ్య ప్యానెళ్ళు గట్టిగా పోటీ పడుతున్నారు. మొత్తం 4039 ఓట్లు ఉన్న ఈ సొసైటీ ఆసియాలోనే బెస్ట్ ఎలైట్ సొసైటీగా పేరొందింది. 1160 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాలనీ ఉండగా 80 శాతం నివాసితులు కోటీశ్వరులుగా నమోదై ఉన్నారు. ఈ ఎన్నికల్లో పలువురు సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, వీవీఐపీలు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార దిగ్గజాలు ఓటు హక్కు వినియోగించుకోనున్నాయి. ఓటు హక్కు కలిగిన వారిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సినీ హీరోలు చిరంజీవి, నాగార్జున, మహేష్‌బాబు, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ పాటు నిర్మాత నాగవంశీ, ఏషియన్ మూవీస్ సునీల్ నారంగ్, జస్టిస్ చలమేశ్వర్, జ్యువెలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ కౌశిక్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, హెటిరో డ్రగ్స్ పార్థసారధి రెడ్డి, ఎంఎస్ఎన్ ఫార్మా అధినేతి, దివీస్ ల్యాబ్స్ అధినేతతో, ప్రముఖ బిల్డర్లు డీఎస్ఆర్, జీవీపీఆర్, కేఎన్ఆర్‌లతో పాటు తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ప్రముఖ వ్యాపారులు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ఓటు హక్కు కలిగి ఉన్నారు. 4039 మంది ఓటర్లలో 1656 మంది వీవీఐపీలు ఉన్నారు. ఇందులో 95 మంది మల్టీ మిలియనర్లు ఉండగా 68 మంది భారతదేశ టాప్ 100 ధనవంతుల్లో ఉన్నవారు ఉన్నారు. ఈ ఎన్నికలు అత్యంత ఖరీదైనవిగా భావిస్తున్నారు.

## తెలంగాణలో అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర.. ఇంటర్ అర్హతతో 15,982 పోస్టుల భర్తీ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం 15,982 పోస్టులను సెప్టెంబర్ నెలలోగా భర్తీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ నియామకాలు జిల్లా స్థాయిలో జరగనున్నాయి. మొత్తం ఖాళీలలో జోన్-1 పరిధిలో 1,853 టీచర్ పోస్టులు, 7,737 ఆయా పోస్టులు ఉన్నాయి. జోన్-2 పరిధిలో 1,247 టీచర్ పోస్టులు, 5,145 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ (ఇంటర్) ఉత్తీర్ణులై ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. భ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంటర్వ్యూ ద్వారా జరగనుంది. ఎంపికలో భాగంగా అభ్యర్థుల ఇంటర్మీడియట్‌లో సాధించిన మార్కులకు 70 శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. ఇంటర్వ్యూకు 10 శాతం మార్కులు కేటాయించారు. అలాగే, ప్రత్యేక కేటగిరీల కింద వితంతువులకు 5 శాతం, అనాథలకు 10 శాతం, దివ్యాంగులకు 5 శాతం చొప్పున వెయిటేజీ కల్పించనున్నారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసి, సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిర్ణయంతో వేలాది మంది నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## అమరావతిలో 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ: కొల్లు రవీంద్ర



ప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి ఆంధ్రప్రదేశ్‌ను క్రీడారంగంలో ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం భారీ ప్రణాళికలు రచిస్తోంది. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో పాల్గొన్న మంత్రులు కొల్లు రవీంద్ర, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి... రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తీసుకోబోతున్న కీలక నిర్ణయాలను వెల్లడించారు. భారతదేశానికే ఆదర్శంగా రాజధాని అమరావతిలో 2,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ 'స్పోర్ట్స్ సిటీ'తో పాటు 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు కొల్లు రవీంద్ర తెలిపారు. క్రీడలను క్షేత్రస్థాయిలో ప్రోత్సహించడానికి పీవీ సింధు, పుల్లెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖ క్రీడాకారుల అకాడమీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ప్రారంభించామని, ప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని రికార్డు సృష్టించారని గుర్తు చేస్తూ, రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రాన్ని వైజాగ్, అమరావతి, తిరుపతిగా 3 జోన్లుగా విభజించినట్లు తెలిపారు. క్రీడా పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తున్నామని, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు సీఎస్ఆర్ నిధులతో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానాలను అభివృద్ధి చేసి గ్రామీణ యువతకు క్రీడా సదుపాయాలు మెరుగుపరచనున్నట్లు వివరించారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## జిల్లా ఉన్నతాధికారులు వారంతా...
## అప్పుడప్పుడు కనిపిస్తారు,.....

### జిల్లాలో కొందరు ఉన్నతాధికారుల తీరిది..

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29 జిల్లాలో నలభైకిపైగా ఉండే ప్రభుత్వ శాఖల్లో కొంతమంది అధికారుల విధి నిర్వహణ పట్టుతప్పుతోంది. రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి ఏదైనా వీడియో కాన్ఫరెన్సులు ఉన్నాయా.. లేదా ఆరా తీసుకొంటూ విధులు నిర్వర్తిస్తున్నారే తప్పితే కార్యాలయాల్లో సరిగా ఉండటం లేదు. మరికొందరైతే కలెక్టర్ సమావేశాలకు సైతం హాజరు కావటం లేదు. బాధ్యతల నిర్వహణను కిందిస్థాయి ఉద్యోగులపై నెట్టేసి తప్పించుకోవటంతో పారదర్శకత కొరవడుతోంది. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం మండలస్థాయిలోనూ ఫిర్యాదుల విభాగానికి ప్రాధాన్యత ఇచ్చి జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు ప్రయత్నిస్తుంటే జిల్లాస్థాయి అధికారుల వ్యవహారశైలి దానికి భిన్నంగా ఉంటోంది.ఆయన అందరికీ అన్నంపెట్టే కీలకశాఖాధిపతి. ఇటీవల జిల్లాకు బదిలీపై వచ్చీ రాగానే ఉద్యోగుల విధి నిర్వహణను ప్రక్షాళన చేయటంతో ఆయన బాగానే పనిచేస్తారనే భావన వ్యక్తమైంది. కానీ వారంలో రెండుసార్లు హైదరాబాద్ నుంచి రాకపోకలు సాగిస్తుండటంతో ఆయనపై నమ్మకం సడలింది. సోమవారం కలెక్టర్ నేతృత్వంలో ప్రజావాణిలో కనిపించి, మరుసటి రోజు రాష్ట్ర రాజధాని నుంచి ఉన్నతాధికారులు నిర్వహించే వీసీలో పాల్గొని హైదరాబాద్ వెళ్లటం విధి నిర్వహణగా మారింది. మధ్యలో శుక్రవారం లేదంటే శనివారం వచ్చి తిరిగి వెళ్లాక మళ్లీ సోమవారమే కనిపిస్తారు.పల్లెల్లో ప్రగతికి సూచికగా నిలిచే ఉన్నతాధికారిది మరో తీరు.. ప్రభుత్వం రూ.వందల కోట్లు వెచ్చించే శాఖకు అధిపతి. కానీ ఆయన దర్శనభాగ్యం అంతసులభం కాదు. రెగ్యులర్ పోస్టు జిల్లాలోనే ఉంది. నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఇన్చార్జి. ఆయన స్థానికంగా ఉండకపోవడం ప్రతిబంధకంగా మారుతోంది. నిజామాబాద్, నిర్మల్ ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తున్న ఆయన జిల్లా పరిధిలోని జరిగే కలెక్టర్ సమీక్షలకు సైతం హాజరుకారు.ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుంటే ఆ శాఖలకు చెందిన కొందరు అధికారులు కార్యాలయాల్లో అందుబాటులో ఉండటం లేదు. సిబ్బందితోపాటు వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి ప్రజలు వచ్చి ఆరా తీస్తే కలెక్టర్ సమావేశంలో ఉన్నట్లు సమాధానం వస్తుంది. వాస్తవంగా ఆ శాఖలపై సమీక్షలు అరుదుగా జరుగుతున్నప్పటికీ అడిగేవారెవరూ లేనందున వారి మాటే చెల్లుబాటవుతోంది.కొన్ని అనుబంధ శాఖల అధికారుల తీరు కూడా అభాసుపాలవుతోంది. విద్యార్థి, యువజన, సాంస్కృతి క్రీడాకారులతోపాటు సామాన్య, మధ్యతరగతి, పారిశ్రామిక వర్గాలుగా విభజించి ప్రభుత్వం కార్యక్రమాలకు రూపకల్పన చేస్తుంది. ఇందులో జిల్లా అధికారుల పాత్ర కీలకం. ఈ అధికారుల పనితీరుపై సరైన పర్యవేక్షణ కొరవడుతోంది. కలెక్టర్ ఉంటారనే ఆలోచనతో సోమవారం ఒకరోజు మాత్రమే హడావిడి కనిపిస్తోంది. ఆ తర్వాత జిల్లాస్థాయి అధికారులు ఎవరు అందుబాటులో ఉంటున్నారో.. ఎవరు లేరో అనే విషయంపై పట్టింపు ఉండటం లేదు.

## జిల్లాలో ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు -
## ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజర్షిషా





ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29క్రీడా పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడా జ్యోతి వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆదిలాబాద్, జైనథ్, ఐటిడిఎ స్పోర్ట్స్ పాఠశాలలు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. క్రీడాకారుల ప్రగతికి అవసరమైన మౌలిక వసతులు, కోచ్‌లు, ప్రిన్సిపాల్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూడో, హాకీ తదితర విభాగాలలో జిల్లా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని భరోసా కల్పించారు.అనంతరం జిల్లాలోని పలువురు పూర్వ క్రీడాకారులను శాలువాలతో సత్కరించి, మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ దయానంద్ రెడ్డి, ప్రముఖ క్రీడాకారులు, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతుంది: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29:జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉట్నూర్ మండలంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా ర్యాలీలో ఎమ్మెల్యే గారు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా ప్రదర్శించిన నృత్యాలను తిలకించిన ఎమ్మెల్యే గారు వారిని అభినందించారు. ఇటీవల వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులను ఎమ్మెల్యే గారు ఘనంగా సన్మానించి, వారి ప్రతిభను అభినందించారు. అనంతరం క్రీడా విద్యార్థులకు ఎమ్మెల్యే గారు స్వయంగా స్పోర్ట్స్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు మాట్లాడుతూ.. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించవచ్చని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు.విద్యార్థులు క్రీడా రంగంలో తమ ప్రతిభను చాటుతూ మన ప్రాంతానికి, మన రాష్ట్రానికి, మన దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకుని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు.

## రాఖీ పండుగ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులకు రాఖీలు కట్టిన మేతరి రోజా రాణి



కుత్బుల్లాపూర్ ఆగస్టు 29 (లోకల్ గైడ్ ప్రతినిధి) సోదర--సోదరీమణుల ఆత్మీయఅనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకొని ఎంహెచ్ది రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్--డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ మేతరి రోజా రాణి పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక ఉద్యమ నాయకులను కలిసి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వారి నివాసంలో కలిసి రోజా రాణి రాఖీ కట్టారు. అనంతరం ఆయన సతీమణి ఈటల జమునమ్మతో పాటు కుటుంబ సభ్యులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగను రాష్ట్ర కార్యాలయంలో కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కూడలి ప్రవీణ్, కొమ్ము కృష్ణ, సుమన్ తదితర మాదిగ హక్కుల దండోరా నాయకులకు కూడా రోజా రాణి రాఖీలు కట్టిపండుగశుభాకాంక్షలుతెలిపారు.అనంతరం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వారి నివాసంలో కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సతీమణికి కూడా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రోజా రాణి మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు, సామాజిక ఉద్యమకారులతో సోదర భావంతో ఈ పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

## అదిలాబాద్ మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికలో పట్టు ఎవరు సాధిస్తారు. ?

### రసకందాయంలో 'కోఆప్షన్' ఎన్నిక ఈనెల 31న బల్దియాలో సమావేశం

### పట్టు కోసం పాలక, విపక్షాలయత్నం

### ఎవరిది పైచేయి అవుతుందోనని ఆసక్తి

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29: ఆదిలాబాద్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులఎన్నిక ఇప్పటికే ఒకసారి వాయిదా పడింది. మరోసారి నిర్వహించాలని విపక్షాల పట్టుపడుతుండగా, పదవి ఆశిస్తున్న ఒకరు హైకోర్టులో పిటిషన్ కూడా వేశారు. ఎన్నికను పెండింగ్లో పెట్టాల ని పాలకపక్షం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దీనిపై కోర్టులో రిట్ పిటిషన్ వేయగా ప్రతికూల నిర్ణయం వచ్చింది. సమావేశం ఎలాగైనా నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. దీంతో ఈనెల 31న మళ్లీ సమావేశం నిర్వహించాలని పాలకపక్షం నిర్ణయించింది. సమావేశం సాఫీగా జరిగితే నాలుగు కోఆప్షన్ సీ ట్లు పాలకపక్షం నుంచి చేజారే అవకాశముంది. సమావేశాన్ని నిరోధిస్తే మరికొంత కాలం విపక్షాన్ని నిరోధించినట్లవుతుంది. ఎశీఎ వ్యూహ, ప్రతివ్యూహాలతో పాలక, విపక్షాలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి.ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 49మంది కౌన్సిలర్ స్థానాలుండగా, గత ఎన్ని కల్లో బీజేపీ 21, కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ ఆరు, ఎంఐఎం ఆరు, స్వతంత్రులు ఐదు స్థానాల్లో గెలుపొందారు. ఎక్స్ అఫీ షియో సభ్యత్వం ద్వారా ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్థానాలను కలుపుకొని స్వతంత్రుల మద్దతుతో బీజేపీ బల్దియా పీఠాన్ని దక్కించుకుంటుందని అంతా భావించారు. కానీ, అనూహ్యంగా స్వతంత్ర కౌన్సి లర్ బండారి అనూషను చైర్పర్సన్గా ప్రతిపాదిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం జతకట్టాయి. మిగతా స్వతంత్రుల మద్దతు తీసుకుని బీజేపీ ఆశలపై నీళ్లు చల్లాయి. చైర్పర్సన్ బండారి అనూష భర్త బండారి సతీశ్తో కలిసి అప్పట్లోనే కాంగ్రెస్లో తిరిగి చేరడంతో ఆ పార్టీ బలం 12కు పెరిగింది. ఈ పరిణామం తర్వాత కోఆప్షన్ పదవులనూ పాలకపక్షం సునాయసంగా దక్కించుకునేలా వ్యూహం వేస్తుంద ని అంతా భావించారు. కానీ, కోఆప్షన్ ఎన్నిక వచ్చేసరికి రాజకీయాలు మా రాయి. నలు గురు స్వతంత్ర సభ్యులు బీజేపీ పక్షాన నిలిచారు. బీజే పీ, స్వతంత్ర కౌన్సిలర్లు, ఎక్అఫీషియో ఓట్లు కలుపుకొని మెజార్టీ మార్క్ న్ను ఇప్పటికే బీజేపీ సాధించింది. గత జూన్ 27న కోఆప్షన్ ఎన్నిక నిర్వహించగా, కోరం లేదంటూ, సమావేశం సాఫీగానిర్వహించకుండా విపక్ష సభ్యులు ప్రతిఘటిస్తున్నారని ఆరోపిస్తూ పాలకపక్షం ఆ సమావేశాన్ని బహిష్కరించింది. తాజాగా మరోసారి ఎన్నిక నిర్వహిస్తుండడంతో అందరి దృష్టి అటువైపే మళ్లింది.

### నాలుగు కోఆప్షన్ స్థానాలు ఇలా..

నాలుగు కోఆప్షన్ స్థానాలను భర్తీ చేసేందుకు ఈ ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఇందులో జ నరల్ స్థానంలో ఇద్దరిని, మైనార్టీ స్థానంలో ఇద్దరిని ఎన్నుకోవాల్సి ఉంది. రెండు స్థానా ల్లో తప్పనిసరిగా మహిళలను ఎన్నుకోవా ల్సి ఉంటుంది.ఇందుకోసం అప్పట్లో దరఖాస్తులు స్వీకరించగా, జనరల్ స్థానంలో 13 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో ఎనిమిది మంది పురుషులు, ఐదుగురు మ హిళలున్నారు. మైనార్టీలో కూడా 13 దరఖా స్తులు రాగా, అందులో కూడా ఎనిమిది మంది పురుషులు, ఐదుగురు మహిళలున్నారు. ఇప్పు డు వీరి నుంచే ఆ నలుగురు కోఆప్షన్ సభ్యులను ఎ న్నుకోవాల్సి ఉంటుంది.రెండు నెలల కిందట నిర్వహించిన సమావేశంలో బీజేపీ, స్వతంత్ర, కోఆప్షన్ సభ్యుల సంఘటితంతో మెజార్టీ సాధించి నాలుగు సీట్లు కైవసం చేసుకునే పరిస్థితి ఏర్పడింది. అప్పు డు సమావేశం రద్దు కావడంతో ఇప్పటివరకు ఎన్ని క ఆగినా ఇప్పటికీ ఆ సంఘటితం అలాగే ఉంది. దీంతో సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని విపక్షం, నిలువరించాలని పాలకపక్షం ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో ఎవరిది పైచేయి అవుతుందోనన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

### ఎవరిది పైచేయి అవుతుందో!

**ఆరోజు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారని, అధికార, పాలకపక్షం దౌర్జన్యంగా కమిషనర్తో ఆ మీటింగ్ జరగకుండా చేసి కోఆప్షన్ సభ్యుల ఎన్నికను నిలిపివేశారని విపక్షం ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో జరగబోయే సమావేశాన్ని సాఫీగా నిర్వహించాలని బీజేపీ, స్వతంత్ర సభ్యులు కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకోసం స్పెషలాఫీసర్ను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. సీసీ కెమెరాల నిఘా నీడలో ఎన్నిక సజావుగా నిర్వహించాలని కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు పాలకపక్షం ఈ సమావేశాన్ని ఎలాగైనా నిరోధించాలని, మరికొంత కాలం కోఆప్షన్ సభ్యుల ఎన్నికను దాటవేయాలని ప్రయత్నిస్తోంది. ఆ తర్వాత పరిస్థితులను అనుగుణంగా మార్చుకుని ఎన్నికలకు వెళ్లొచ్చని భావిస్తోంది. ఈ ఎత్తుగడ ఫలిస్తుందో.. లేదో చూడాల్సిందే. కాగా, కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రత్యేక సమావేశం ఈనెల 31న మధ్యాహ్నం 3గంటలకు కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. సభ్యులంతా సకాలంలో హాజరుకావాలని కోరారు.**

## అక్రమ వసూళ్లకు చెక్

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29

### ట్రెజరీలో పేపర్లెస్ విధానం ఆన్లైన్లోనే బిల్లుల చెల్లింపు ప్రక్రియ

### ఈనెల 15 నుంచి అమల్లోకి..

ఆదిలాబాద్: ట్రెజరీలో ఏదైనా బిల్లు పాస్ కావాలంటే ఎంతో కొంత చేయి తడపాల్సిందే. కొన్ని సందర్భాల్లోనైతే ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులకనుగుణంగా పర్సంటేజీల రూపంలో కమీషన్లు ఇవ్వాల్సి వచ్చేది. ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, సర్పంచ్లు వంటివారేవరు ఇందుకు మినహాయింపు కాదనేది బహిరంగ రహస్యం. ఇలాంటి అక్రమ వసూళ్లకు ప్రభుత్వం చెక్ పెట్టింది. బిల్లులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే పేపర్ లెస్ విధానం అమల్లోకి తెచ్చింది. ఆన్లైన్లో బిల్లులు సమర్పించి నిబంధనల ప్రకారం సరైన డాక్యుమెంట్స్ జతచేస్తే చాలు బిల్లుల చెల్లింపులు వాటంతట అవే జరగనున్నాయి. ఒకవేళ వా టిని తిరస్కరిస్తే అందుకు సంబంధించి స్పష్టమైన కారణం నమోదు చేయాలి. రాష్ట్రస్థాయి నుంచి బి ల్లుల చెల్లింపు ప్రక్రియనుపర్యవేక్షిస్తుండటంతో పారదర్శకత పెరిగి అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.

### హార్డ్ కాపీలకు స్వస్తి..

ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యాయులు, సిబ్బంది వేతనాలకు సంబంధించి ఆయా శాఖల డీడీఓలు బిల్లులను సిద్ధం చేసి ఆన్లైన్లో ట్రెజరీకి పంపించేవారు. ఆ బిల్లుల హార్డ్ కాపీలను సైతం కార్యాలయ ఉద్యోగి ద్వారా ఎస్టీఓలకు పంపించేవారు. వాటిని అక్కడి ఉద్యోగులు పరిశీలించి బిల్లులు చెల్లించేవారు. ఈక్రమంలో బిల్లులను పాస్ చేసేందుకు అక్కడి అధికారులు, ఉద్యోగుల చేయి తడపాల్సి వచ్చేది. బిల్లులు త్వరితగతిన పాస్ కావాలంటే ముడుపులు ముట్టజెప్పాల్సిందే. దీంతో పర్సంటేజీల రూపంలో కమీషన్లు అందజేయాల్సి వచ్చేది. ఇక నుంచి హార్డ్ కాపీలకు ప్రభుత్వం స్వస్తి పలికింది. ట్రెజరీలో పూర్తిగా ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తూ పేపర్లెస్ విధానానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 15 నుంచి అమల్లోకి వచ్చిన నూతన విధానంతో బిల్లులను పట్టుకుని ఉద్యోగులు, సిబ్బంది ట్రెజరీ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది. ఉద్యోగులే కాదు కాంట్రాక్టర్లు, సర్పంచ్లు సైతం వారు చేసిన పనులకు సంబంధించి ఆయా శాఖల ద్వారా బిల్లులు ఆన్లైన్లో సమర్పిస్తే సరిపోతుంది.

### పారదర్శకంగా చెల్లింపు

పేపర్లెస్ విధానంలో భాగంగా ఆయా శాఖల డీడీఓలు ప్రతి నెలా 25వ తేదీలోగా ఆన్లైన్లో బిల్లులను సమర్పించాల్సి ఉంటుంది. బిల్లులను నిర్ధారించేలా అందుకు అవసరమైన డాక్యుమెంట్స్ జతచేయాలి. ఈ బిల్లులు ఆన్లైన్లో ట్రెజరీ కార్యాలయ ఆడిటర్స్ (ఉద్యోగుల) లాగిన్కు వస్తాయి. వారు పరిశీలించి ధ్రువీకరించిన తర్వాత వాటికి టోకెన్ నంబర్లు జారీ చేస్తారు. ఆ వివరాలను ఎస్టీఓ లాగిన్కు పంపిస్తారు. ఎస్టీఓలు పరిశీలించి వివరాలు సక్రమంగా ఉన్నాయని ధ్రువీకరిస్తే ఏటీఓ లాగిన్కు వెళ్తాయి. ఏటీఓలు పరిశీలించాక నిబంధనల ప్రకారం ఉంటే వాటిని ఈ కుబేర్కు పంపిస్తారు. రూ.5లక్షలకు మించిన బిల్లులు ఉంటే మాత్రం వాటిని ట్రెజరీ డీడీ ధృవీకరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆమోదం అనంతరం సంబంధిత వ్యక్తుల ఖాతాల్లో వేతనాలు, బిల్లులు జమ కానున్నాయి. బిల్లులను తిరస్కరిస్తే అందుకు గల కారణాన్ని నమోదు చేయాలి. లేని పక్షంలో మెమోలు జారీ చేయనున్నారు. ప్రస్తుతం బిల్లుల పరిశీలన ప్రక్రియ జిల్లా స్థాయిలోనే జరగనుండగా భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఆ బిల్లు ఏదైనా జిల్లాకు పంపించి సంబంధిత ఆడిటర్లచే పరిశీలించేలా ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో ఏ బిల్లును ఎవరు ఆమోదిస్తున్నారో కూడా ఉద్యోగులకు తెలిసే 60 అవకాశముండదు. తద్వారా ట్రెజరీలో అవినీతికి చెక్పడనుందనే భావనను ఉద్యోగులు వ్యకం చేసున్నారు.జిలా సమాచారం..సబ్ ట్రెజరీ ఉద్యోగులు6 1,691ఉట్నూర్ 1,701ఆదిలాబాద్ 6,090మొత్తం

ఉద్యోగులు 9,492ప్రతీనెల బిల్లుల చెల్లింపులు(సగటు) రూ.211 కోట్లుఆన్లైన్లోనే పరిశీలనఎవరైనా బిల్లుల కాపీలతో కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదు. ఆన్లైన్లోనే బిల్లుల ప్రక్రియ జరగనుంది. అధికారులు ఆన్లైన్లోనే బిల్లులు పరిశీలిస్తారు. సంతకాలను సైతం ఈ సిగ్నేచర్ ద్వారా చేస్తారు. ఈ నెల 15 నుంచి నూతన విధానం అమల్లోకి వచ్చింది. - ఎన్.రామచంద్రరాజు, ట్రెజరీ శాఖ డీడీ

## కాలనీల్లో కష్టాలెన్నో..ఆదిలాబాద్లో వర్షాలతో బురదమయమవుతున్న రహదారులు

### మట్టి రోడ్లతో అవస్థలు

### ఇళ్లలోకి చేరే వర్షపు నీటి భయం

### హామీలకే పరిమితమైన అభివృద్ధి పనులు



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29 ఎండాకాలంలో దుమ్ము.. వర్షాకాలంలో బురద... ఇదే ఆదిలాబాద్ పట్టణంలోని పలు కాలనీల ప్రజల దైనందిన జీవితంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.వర్షాకాలంకావడంతో కాలనీవాసుల కష్టా లు మళ్లీ మొదలయ్యాయి. చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు బురదమయంగా మారి ప్రజలు బ యటకు రాపడమే కష్టంగా మారుతోంది. మట్టి రోడ్ల పై ఏర్పడుతున్న గుంతలు ప్రజలకు నిత్య సమస్యగా మారుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారు లు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు.ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఎదురవు తున్నప్పటికీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కని పించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, కృష్ణానగర్, బృందావన కాలనీ, కేఆర్కే కాలనీ, ఇం దిరానగర్, కుర్షిత్ నగర్, మహలక్ష్మీవాడ, దస్నాపూర్ కాలనీతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో వర్షాకా లం వచ్చిందంటే ప్రజలు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో రోడ్లు, డ్రై నేజీలు, మౌలిక వసతుల పేరుతో హామీలు ఇచ్చిన ప్రజాప్ర తినిధులు ఎన్నికలు ముగిసిన తర్వాత కాలనీ ల సమస్యలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

### మట్టి రోడ్లతో నిత్య అవస్థలు..

ఆదిలాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో ఇప్పటికీ మట్టి రహదారులే ప్రధాన ఆధారంగా ఉండటంతో వర్షాలు కురిసిన ప్రతిసారీ రోడ్లు పూర్తిగా బురదమయంగా మారుతున్నాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నా రులు బురదలో జారిపడుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నా రు. కాలనీల్లోకి అత్యవసర పరిస్థితుల్లో అం బులెన్స్ లు, ఇతర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. వర్షం పడితే బయటకు వెళ్లాలంటేనే ప్రజలు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

### ఇళ్లలోకి నీరు.. ప్రజల్లో ఆందోళన..

మరోవైపు పలు కాలనీల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపో వడంతో వర్షపు నీరు రహదారులపై నిలిచిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. భారీ వర్షాలు కురిస్తే నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది ఇదే సమస్య ఎదురవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే కుటుంబాలు వర్షాకాలం వచ్చిందంటే భయాందోళ సలకు గురవుతున్నాయని చెబుతున్నారు. నీటి నిల్వల కారణంగా దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పేర్కొం టున్నారు. వర్షాకాలానికి ముందే కాలువల శుభ్రప రిచే పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ అనేక ప్రాంతాల్లో అవి జరగలేదన్న విమర్శ లు ఉన్నాయి.

### హామీలు ఎన్నో.. పనులు శూన్యం..

ప్రతి ఎన్నికల సమయంలో కాలనీల అభివృద్ధి పేరు తో రోడ్లు వేస్తామని, డ్రైనేజీలు నిర్మిస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నప్పటికీ అవి అమలుకు నోచుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మట్టి రో డ్లను సీసీ రోడ్లుగా మారుస్తామని చెప్పిన హామీలు ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని చెబుతు న్నారు. ఇటీవల ఎన్నికైన కౌన్సిలర్లు సైతం కాలనీల సమస్యల పరిష్కారంపై ఆశించిన స్థాయిలో దృష్టి సారించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరిగి రోడ్లు, డ్రైనే జీలు, అభివృద్ధి పనులపై హామీలు ఇచ్చిన ప్రజాప్రతి నిధులు ఇప్పుడు కాలనీల వైపు చూడటం లేదని స్థానికులు వాపోతున్నారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

### సమస్యలు పరిష్కరించాలి.. ప్రణయ్ చారి, ఇందిరమ్మ కాలనీ,ఆదిలాబాద్

మా ఇందిరమ్మ కాలనీలో మట్టి రోడ్లతో ప్రతివర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులుపడుతున్నాం. వర్షం పడితే రోడ్లన్నీ బురదమయంగా మారి బయటకు వెళ్లలేని పరి స్థితి ఏర్పడుతోంది.డ్రైనేజీ సౌక ర్యం లేక వర్షపు నీరు ఇళ్ల ముం దు నిలిచిపోతోంది.దీంతో కాల నీవాసులు రోగాల బారిన పడుతున్నారు. ఏళ్లుగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా శాశ్వ త పరిష్కారం కనిపించడం లేదు.స్థానిక కౌన్సిలర్ సైతం ఈ సమస్యలపై దృష్టి సారించడం లేదు.ఇప్ప టికైనా అధికారులు కాలనీల్లో పర్యటించి సమస్య లను గుర్తించి సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలి. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




# వంగూరి వాచకం- నవరత్నాలు

1. డాక్టర్ దగ్గరికి వెళ్తే
తగ్గించుకోవాలంటాడు స్ట్రెస్
అది చేయడమే వీలైతే
మిగిలిపోయేది కదా తన ఫీజు .

2.వదరుబోతు మాటలతో
నడపగలమా సంసారం
కదులుతున్న సూదిలో
ఎక్కించగలమా దారం

3.పాపాలు పండితే
శిశుపాలుడు
కోపాలు పెరిగితే
విశ్వామిత్రుడు.

4.బొమ్మంటే
నాకిష్టం
అమ్మంటే
నాకెంతో ఇష్టం.

5.బలంగా ఉంటే
కోరిక
ఉంటుందిగా
తీరిక.

6.అయినా సరేలే
లోన్
కొనాలి సరికొత్త
ఫోన్ .

7.నియమాలకు
నామాలు
గ్రామాలలో
డ్రామాలు.

8.నాడు కోడలైనా
నేడు అత్తైనాఏమి తేడా
అయ్యో పాపం
నేటి అత్తలకు దక్కని హోదా.

9.నీటికున్న బలం తెలీదుగా
ఉప్పెనగా పోటెత్తేవరకు
మాటకున్న విలువ తెలీదుగా
చప్పట్ల మోత మోగే వరక..

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



# నోటీసులు అందుకున్న ఓటర్లతో కలకలాడుతున్న తహశీల్దార్ కార్యాలయాలు



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, ఆగస్టు 29 (లోకల్ గైడ్ ): కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటీసులలో ఓటర్ల పేర్లలో తప్పులను సరిదిద్దుటకు తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన నోటీసులను ఓటర్లు పట్టుకొని శనివారం కార్యాలయాలకు చేరుకోవడంతో ఓటర్లతో కార్యాలయాలు కలకలలాడాయి. నోటీసులు అందుకున్న ఓటర్లు పూర్తి వివరాలతో హాజరు కావడంతో తహసిల్దారులు నోటీసుల పూర్తి వివరాలను, వారి వివరాల డాక్యుమెంట్లను పరిశీలించారు.తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఓటర్ల నుండి జారీ చేసిన నోటీసులు, వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను రెవెన్యూ అధికారులు తీసుకున్నారు. ఉట్నూర్ డివిజన్లోని ఇంద్రవెల్లి, ఉట్నూర్, సిరికొండ మండలాలలో ఓటర్ల నుండి తీసుకుని డాక్యుమెంట్లను ఉట్నూర్ ఆర్డీవో రాథోడ్ మోహన్ సింగ్ పరిశీలించారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల తహసిల్దారులు ప్రవీణ్ కుమార్, రఘునాథ రావులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఓటర్ల నుండి నోటీసులతోపాటు డాక్యుమెంట్లను

# దివ్యాంగుల హక్కుల కోసం సమర శంఖారావం

## కాంగ్రెస్ ప్రభుత్వంపై నేతల విమర్శలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 29: దివ్యాంగుల హక్కులు, సంక్షేమం కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రతిపక్ష నాయకులు ప్రకటించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన 'సమర శంఖారావం' బహిరంగ సభ రాజకీయంగా వేడెక్కింది. దివ్యాంగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందంటూ పలువురు నాయకులు విమర్శలు గుప్పించారు.సభకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావు, దానం నాగేందర్, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సౌకర్యాల కల్పనపై నేతలు మాట్లాడారు.దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, వారి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. దివ్యాంగుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.దివ్యాంగుల పక్షాన అండగా నిలిచి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజా ఉద్యమం తప్పదనే సంకేతాలు సభలో వినిపించాయి.

# నకిలీ ఖాతా సరదా కాదు.. సైబర్ నేరమే!

## ఇతరుల పరువు, మనశ్శాంతితో ఆటలాడితే చట్టం చుట్టుముడుతుంది




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 29:సోషల్ మీడియాలో వేధింపులపై అప్రమత్తతకు సైబర్ పోలీసుల పిలుపుసోషల్ మీడియాలో నకిలీ పేర్లు, నకిలీ ప్రొఫైళ్లతో ఇతరులను వేధించడం.. అవమానించడం.. ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం.. సరదా కోసం చేస్తున్నామనుకుంటే పొరపాటే! ఎదుటివారి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే ఈ చర్యలు సైబర్ నేరాల కిందకు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.నకిలీ ఖాతాల ముసుగులో వ్యక్తులపై అసభ్యకర పోస్టులు చేయడం, పరువుకు భంగం కలిగించడం, నిరంతరం వేధించడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. ఇటువంటి చర్యలతో బాధితులు తీవ్ర మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారని సైబర్ నిపుణులు చెబుతున్నారు. కొందరు బాధితుల జీవితాలపై ఈ వేధింపులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు.నకిలీ ఖాతా వెనుక దాగితే తప్పించుకోలేరు.. సోషల్ మీడియా వేదికలపై చేసే ప్రతి చర్యకు బాధ్యత వహించాల్సిందేనని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ఇతరుల వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం, అవమానకర పోస్టులు చేయడం, ఆన్‌లైన్‌లో వేధించడం వంటి చర్యలపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

### పోస్ట్ చేసే ముందు ఆలోచించండి..

ఎవరినీ దూషించవద్దు.. వేధించవద్దు.. ద్వేషాన్ని రెచ్చగొట్టవద్దు. నకిలీ ఖాతాల ద్వారా వేధింపులకు గురైతే ఆధారాలను భద్రపరచుకుని వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాలని సూచిస్తున్నారు. అత్యవసరంగా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.సోషల్ మీడియా స్వేచ్ఛకు వేదికే.. ఇతరుల జీవితాలతో ఆటలాడేందుకు కాదు. బాధ్యతాయుత వినియోగమే సురక్షిత సైబర్ సమాజానికి బాట వేస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29 విద్యార్థులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండేందుకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పోషకాహార లోపం నివారణకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తోందని తెలిపారు.శనివారం స్థానిక భుక్తాపూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంతో పాటు వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనాన్ని నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు తదితర పోషకాహారాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకోవాలని అన్నారు. శరీర సాధారణ పనితీరు మెరుగ్గా ఉండేందుకు ప్రతిరోజూ తగినంత నీరు తాగడం కూడా చాలా అవసరమని తెలిపారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పరిమితంగా ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. చిన్న వయస్సులోనే మొబైల్ ఫోన్లు, టీవీలకు అధికంగా అలవాటు పడటం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల నిద్ర, ఏకాగ్రత, శారీరక చురుకుదనం వంటి అంశాలపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని, విద్యార్థులు చదువు, క్రీడలు, పుస్తక పఠనం వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కంటి సమస్యలు ఉన్న విద్యార్థులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా కంటి అద్దాలు ధరించాలని కలెక్టర్ సూచించారు. కంటి చూపు సంబంధిత సమస్యలను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స, వైద్యుల సూచనలు పాటించడం ద్వారా కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన సమస్యలను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమకు ఎదురయ్యే సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.ప్రస్తుత పాఠశాల భవనం పురాతనంగా మారినందున నూతన భవన నిర్మాణానికి సుమారు రూ.4 నుంచి రూ.5 కోట్ల వరకు వ్యయం అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. నూతన భవన నిర్మాణం పూర్తయ్యే వరకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాఠశాలను తాత్కాలికంగా డీసీఈబీ కార్యాలయ భవనంలోకి తరలిస్తున్నట్లు వెల్లడించారు.




విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.అనంతరం కలెక్టర్ విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. అంతకుముందు ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, కంటి సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ మాధవి, డీఎంహెచ్ఓ డా. సాధన, స్థానిక కౌన్సిలర్ ప్రకాష్, వైద్యులు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రమేష్ రెడ్డి, డీబీసీఓ కృష్ణ, ఆర్బీఎస్‌కే వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయల వ్యాపారం... రోజుకు లక్షలాది వాహనాల రాకపోకలు..

గంటల్లో గమ్యస్థానాలకు చేర్చే ఎక్స్ప్రెస్వేలు:

పైకి అంతా బాగానే కనిపిస్తున్న భారత హైవేల వెనుక ఒక ఊహించని ఆర్థిక చక్రం తిరుగుతున్నది. మీరు రోడ్డెక్కిన ప్రతిసారీ జేబులోంచి వెళ్తున్న టోల్ డబ్బులు నిజంగా ఎవరి ఖజానాలోకి వెళ్తున్నాయి? కట్టిన బోల్కు తగ్గట్టు మనకు దక్కాల్సిన సౌకర్యాలెన్ని.. క్షేత్రస్థాయిలో ప్రయాణికుడికి మిగులుతున్న అనుభవాలేంటి? రోడ్డు నిర్మాణ ఖర్చు మొత్తం వసూలైనా ఇంకా సాగుతున్న ఆ దందా వెనుక అసలు రహస్యమేంటి? కోట్ల ఆదాయం కురిపించే రోడ్లు ఎవరి చేతుల్లో ఉన్నాయి? మీ ప్రయాణాన్ని, జేబును శాసిస్తున్న ఈ టోల్ వ్యవస్థలోని అసలు నిజాలు, కంటికి కనిపించని ఆర్థిక వ్యవహారాలపై లోకల్ గైడ్ స్పెషల్ స్టోరీ.

రోజుకు వందల కోట్ల ఆదాయం

కనీస వసతులు లేని ప్రయాణం

బడా కంపెనీల గుత్తాధిపత్యం

మన డబ్బులు.. ఎవరి జేబుల్లోకి? ఖర్చు రికవరీ అయినా ఆగని వసూళ్లు

నగదు రహిత టోల్ ప్లాజా

ఫాస్ట్‌ట్యాగ్ అప్ మాత్రమే

జాతీయ ఉన్నత ఖూఖూ వార్షిక పాస్

రికార్డు స్థాయి వసూళ్లు




2025-26 ఆర్థిక సంవత్సరంలో టోల్ వసూళ్ల మొత్తం రూ.67,400 కోట్లకు చేరాయి. 2016లో దేశవ్యాప్తంగా కేవలం 300 టోల్ ప్లాజాలు ఉండగా.. మార్చి 2026 నాటికి ఆ సంఖ్య 1,160కి పెరిగింది. (అంటే సగటున ఏడాదికి 100 చొప్పున పెరిగాయి). 2012లో ఇండియన్ హైవేస్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్ఎంసీఎల్) ఏర్పాటు, 2014లో నేషనల్ ఎలక్ట్రిక్ టోల్ కలెక్షన్ (ఎన్ఈటీసీ) ప్రారంభం ద్వారా ఫాస్టాగ్ విధానం తప్పనిసరి అయింది. ఇది టోల్ లైన్ల వేగాన్ని పెంచడమే కాకుండా.. రోజువారీ ట్రాఫిక్, డబ్బుల వసూళ్ల డేటాను కచ్చితంగా నమోదు చేస్తున్నది. భారతామాల పరియోజన కింద కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల ప్రాజెక్టుల కింద దేశవ్యాప్తంగా కొత్త ఎక్స్ ప్రెస్వేలను, గ్రీన్ ఫీల్డ్ కారిడార్లను అత్యంత వేగంగా నిర్మిస్తున్నది.

### ఆదాయం ఎక్కడ నుంచి వస్తున్నది?

అత్యధిక ఆదాయం ఇచ్చే టాప్ 15 టోల్ ప్లాజాలన్నీ దేశంలోని ప్రధాన నగరాలను కలిపే 'స్వర్ణ చతుర్భుజి' రూట్లోనే ఉన్నాయి.వీటిలో 9 ప్రాణాలు ఢిల్లీ-ముంబై కారిడార్లోనే ఉన్నాయి. 2025-26లో రూ.3,200 కోట్లు వసూలు అయ్యాయి.రాజస్థాన్లోని షాజహాన్ పూర్ టోల్ ప్లాజా ఒక్క ఏడాదిలో రూ.448 కోట్లు వసూలు చేసి దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచింది. 2024-



26 ఆర్థిక సంవత్సరంలో ఇదే టోల్ ప్లాజా శివ స్థానంలో ఉంది.ఈ ప్లాజా రాజస్థాన్-హర్యానా సరిహద్దు సమీపంలోని నీమానా వద్ద, ఢిల్లీ-జైపూర్ (ఎన్ హెచ్-48) జాతీయ రహదారిపై ఉంది. ఇది దేశ రాజధాని ఢిల్లీని, పారిశ్రామిక నగరమైన ముంబైతో కలిపే అత్యంత కీలకమైన వాణిజ్య కారిడార్లలో ఒకటి.నిమ్రానా పరిసర ప్రాంతాలు ప్రధాన పారిశ్రామిక, తయారీ రంగానికి కేంద్రంగా ఉన్నాయి. దీంతో ఢిల్లీ- గురుగ్రామ్ - జైపూర్ మధ్య ఎప్పుడూ సరుకు రవాణా వాహనాలు తిరుగుతుంటాయి..2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని ఒక టోల్ ప్లాజా సగటు వసూలు రూ.58 కోట్లు మాత్రమే కానీ, షాజహాన్పూర్ ప్లాజా ఒక్కటే రూ.443 కోట్లు వసూలు చేసింది. అంటే సాధారణ టోల్ ప్లాజాల కంటే దాదాపు 8 రెట్లు ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించింది.ఇక్కడ ఒక ప్రైవేట్ కారు వన్-వే టోల్ రూ.195 జాగా... బస్సులు, ట్రక్కులకు రూ.665. అలాగే 4 లేదా అంతకంటే ఎక్కువ ఆక్సిల్స్ ఉన్న భారీ కంటైనర్లకు రూ.1,000 కంటే ఎక్కువ వసూలు చేస్తారు. ఈ కారిడార్పై సరుకు రవాణా ఎక్కువగా ఉండటం వల్ల ఆదాయం భారీగా పెరిగింది.ఈ టోల్ ప్లాజాను పింక్ సిటీ ఎక్స్ ప్రెస్వే ప్రైవేట్ లిమిటెడ్ ఆపరేట్ చేస్తున్నది.ఎవరు ఎక్కువ టోల్ కడుతున్నారు? దేశంలోని మొత్తం టోల్ ప్లాజాల్లో మూడో వంతు కంటే ఎక్కువ భాగం కేవలం 3 రాష్ట్రాల్లోనే ఉన్నాయి. రాజస్థాన్లో 159 ప్లాజాలు. ఉత్తరప్రదేశ్ 136 ప్రాణాలు, మహారాష్ట్రలో 96 ప్రాణాలు ఉన్నాయి. ఢిల్లీ-ఎన్ సీఆర్, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాల చుట్టూ సరుకు రవాణా (ఫ్రైట్) కారిడార్లు, పోర్టులను కలిపే మార్గాల్లోనే టోల్ ప్లాజాలు ఎక్కువగా ఉన్నాయి.రోడ్లపై ప్రయాణించే మొత్తం వాహన లావాదేవీల్లో ప్రైవేట్ వాహనాలు (కార్లు, జీపులు) వాటా 62% ఉంది. కానీ, కార్లకు టోల్ చార్జీలు తక్కువగా ఉండటం వల్ల మొత్తం ఆదాయంలో వీటి వాటా కేవలం 23% మాత్రమే. కమర్షియల్ వెహికల్స్ (ట్రక్కులు, బస్సులు) టోల్ చార్జీలు ఎక్కువగా ఉండటం వల్ల 77% రాబడి వీటి

# త్యాగానికి ప్రతీక రక్షా బంధన్..!

వీర జవానుల విగ్రహాలకు

రాఖీ కట్టిన సోదరీమణులు

వర్తమన్నూర్, నర్సాపూర్లో వైవిధ్యంగా పండగ..!



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29:అన్నా చెల్లెళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండగ ఆ గ్రామాల్లో మాత్రం వైవిధ్యంగా త్యాగాలను స్మరిస్తూ రక్షాబంధన్ నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం నర్సాపూర్, బజార్ హాట్నూర్ మండలం వర్తమన్నూర్, తాంసి మండలం పొన్నారి గ్రామంలో అమరులైన వీర జవానుల విగ్రహాలకు రాఖీ కట్టి తమ అనుబంధాన్ని స్మరించుకున్నారు. రక్తసంబంధం కంటే విలువైన అమరులైన త్యాగాలను స్మరించుకుంటూ గ్రామస్తులుసైతం నివాళులర్పించారు. దేశ సేవ కోసం పరితపిస్తూ కుటుంబ సభ్యుల ఆత్మీయ అనుబంధాన్ని పక్కన పెట్టి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన తమ తోబుట్టువులు భౌతికంగా లేకపోయినా వారిస్మారకార్థం గ్రామాల్లో నిర్మించిన విగ్రహాలకు పూజలు చేసి రాఖీ కట్టి నివాళులర్పించారు.

### ఈసారి ఇలా కడతానని కలలో కూడా ఊహించలేదు..

సోదరి అఖిల

ఆదిలాబాద్ జిల్లా వర్తమాన్నూర్ గ్రామానికి చెందిన సోదరుడు నలుమల ఆకాష్ చిన్నప్పటినుండి డిగ్రీ వరకు కలిసే చదువుకున్నాం. కుటుంబంలో ఆకాష్ తో ఉన్న ఆప్యాయత, అనుబంధం జీవితాంతం మర్చిపోలేనిది. అయితే దేశ సేవ కోసం తోబుట్టువులను వదిలి తమ్ముడు ఆకాష్ నాలుగేళ్లకిందటే అస్సాం రైఫిల్స్ సైన్యంలో చేరి విధి నిర్వహణలో పరిగెత్తుతూ అక్కడే కుప్పకూలిపోయాడు. 25 ఏళ్ల వయసులోనే తమ్ముడు గత ఏడాది అక్కడే చివరి శ్వాస వదలడం తమ కుటుంబ సభ్యులను గుండెలను పిండేసింది. ప్రతి ఏటా ఇంటికి వచ్చి, లేదంటే పోస్టులో రాఖీ పంపి ప్రేమానుబంధాన్ని నెమరు వేసుకుంటాం. ఈసారి ఆకాష్ లేకపోవడంతో పుట్టింటికి వచ్చి ఇక్కడ నెలకొల్పిన విగ్రహానికి పూజలు చేసి రాఖీ కట్టాల్సి వచ్చిందని అక్క అఖిల గుండెలవిసేలా రోదిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. తమ్ముడు త్యాగాలతో పాటు తోబుట్టువుల అనుబంధాన్ని ఉద్వేగంగా పాలుపంచుకున్నారు.

### నర్సాపూర్ లో అమర జవాన్ కేంద్రే సంజీవ్ కు రాఖీ..!

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎనిమిది మంది యువకులు దేశ సరిహద్దుల్లో వీర జవానులుగా సేవలందిస్తున్నారు. అయితే ఆర్మీ నర్సింగ్ విభాగంలో సౌత్ సుడాన్ లో మెడికల్ క్యాంపు సందర్భంగా సేవలందిస్తూ అక్కడే 2021 లో ప్రాణాలు వదిలాడు. గ్రామస్తులతో ఆత్మీయంగా ప్రేమాభిమానాలతో మమేక మయ్యే సంజీవ్ త్రీ రాని లోకాలకు వెళ్లడంతో గ్రామస్తులు విశన్న వదనంతో ఆ ఊరి లోనే విగ్రహాన్ని కట్టించారు. వీర జవాన్ వేషధారణలో అచ్చు గుద్దినట్టు ఉండే సంజీవ్ విగ్రహానికి ప్రతి ఏటా కుటుంబ సభ్యులు ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ జరుపుకుంటారు. ఈరోజు పండగసందర్భంగా అక్కాచెల్లెళ్లతో పాటు గ్రామస్తులు కూడా రాఖీలు కట్టి ఆత్మీయత భావమే కాకుండా త్యాగాలను కూడా స్మరించుకుంటూ నివాళులర్పించారు. పొన్నారి గ్రామంలోనూ గ్రామస్తులు నిర్మించిన వీర జవాన్ల విగ్రహాలకు రాఖీలు కట్టి పండగ విశిష్టతను చాటుకున్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




## ఎస్ ఐ ఆర్ లో సవరణ ఉంటే సరి చేసుకోండి.

## తిరుమల పూర్ లో సవరణ ప్రక్రియను పరిశీలించిన తహసిల్దార్ రాధాకృష్ణ.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 29.జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను రాజాపూర్ రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం రోజు రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించి, ఎస్ ఐ ఆర్ లో ఓటరు పేరు కానీ, తండ్రి పేరు కానీ, చిరునామా లేదా ఇతర వివరములు ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరి చేసుకోవాలని రాజాపూర్ మండల తహసిల్దార్ రాధాకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మంజుల, గ్రామ సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్, మరియు రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న మూడు కృష్ణ ప్రసాద్‌కు బీఆర్ఎస్ నేతల పరామర్శ

**మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్యతో కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న నాయకులు**



కామేపల్లి , లోకల్ గైడ్ న్యూస్ , ఆగష్టు 29 : కామేపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకులు శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ కామేపల్లి మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు మూడు కృష్ణ ప్రసాద్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన ఆరోగ్యంపై కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మూడు కృష్ణ ప్రసాద్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. అనారోగ్యంతో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోమా మోహన్ రెడ్డి, కామేపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ బానోత్ మంగు, గడ్డం వెంకటేశ్వర్లు, మూడు శ్రీను, కన్నమాల రాంబాబు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్, రామకృష్ణ, రాందాస్ మధు, సూర్య, భాను ప్రసాద్, బొంగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం పగ్గాలు అబ్బూరి నరహరి చేతికి

**ఏకగ్రీవ ఎన్నిక.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన అధ్యక్షుడు**



వైరా : లోకల్ గైడ్ న్యూస్ , ఆగష్టు 29 : ఖమ్మం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం గోపవరం గ్రామపంచాయతీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బూరి నరహరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లాలోని సర్పంచులందరికీ అబ్బూరి నరహరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యత అప్పగించిన ప్రతి సర్పంచ్‌కు అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యల కోసం కృషి చేస్తానని నరహరి తెలిపారు. జిల్లాలోని సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ వారి హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సంఘం తరపున నిరంతరం పనిచేస్తానన్నారు. తనకు ఈ బాధ్యత దక్కేందుకు సహకరించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణతో పాటు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి అబ్బూరి నరహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సర్పంచుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ సర్పంచులు, కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, పీసీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమిపూజ

## రూ.2 లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో పనులకు శ్రీకారం



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 29:ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ వార్డు సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు.గౌరవ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సి.ఎస్.ఆర్. నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరు కావడంతో గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కావడం విద్యార్థులు, నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, పుస్తక ప్రియులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు విజ్ఞానాన్ని అందించే కేంద్రంగా గ్రంథాలయం అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్, దేవేందర్, సీతారాం, జయందర్, కవిత, మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి--బీజేపీ లడాయి నిరసన దీక్ష

రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన అందే బాబన్న



( లోకల్ గైడ్ షాద్ నగర్ )విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన "ఫీజుల బకాయి--బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ చేపట్టిన నిరసన దీక్షకు షాద్‌నగర్ బీజేపీ ఇన్‌చార్జ్ అందే బాబన్న, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

## విద్యార్థులు, మహిళల ఆత్మీయ రాఖీ శుభాకాంక్షలు అందుకున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 29.జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డికి రాఖీలు కట్టి ఆత్మీయంగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సిద్దోటం గ్రామంలో మహిళలు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి రాఖీలు కట్టి సోదర భావంతో రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి విద్యార్థులు, మహిళల ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాఖీ పండుగ అన్న చెల్లెల, అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతిక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఓబీసీ కమిటీలను పునర్నిర్మించి పార్టీని మరింత పటిష్టం చేస్తాం

డీసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి



నారాయణపేట,ఆగస్టు 29: ఓబీసీ కమిటీలను పునర్నిర్మించి కాంగ్రెస్ పార్టీ నీ మరింత పటిష్టం చేస్తామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కే.ప్రశాంత్ రెడ్డి అన్నారు.శనివారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో (సీవీఆర్ భవన్) జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఓబీసీ కమిటీల పునర్నిర్మా ణం,పార్టీ సంస్థాగత బలోపే తంపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టి పి సి సి పరిశీలకులు కోట్ల చంద్ర య్య హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ,ఓబీసీ కమిటీలను పునర్నిర్మించి పార్టీని మరింత పటిష్టం చేస్తామని అన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు,ఓబీసీ వర్గాలను కాంగ్రెస్ పార్టీతో మరింత అనుసంధానం చేసి పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలో ఓబీసీ కమిటీలను పునర్నిర్మించ డంపై సమావేశంలో విస్తృ తంగా చర్చించారు.జిల్లా ఓబీసీ చైర్మన్‌తో పాటు మండల, టౌన్ ఓబీసీ అధ్యక్షులనియామకాలు,మండల, గ్రామ,టౌన్ కమిటీల ఏర్పాటు,అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఓబీసీ కమిటీల పునర్నిర్మాణంపై సమీక్షించారు.పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులు,కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పి స్తూ,అన్ని వర్గాలకు సము చిత ప్రాతినిధ్యం ఉండేలా కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులకు సూచించారు.జిల్లా,రాష్ట్రస్థాయి ఓబీసీ కమిటీలలో నియమించాల్సిన అర్హులైన నాయకుల పేర్లను సేకరించి పార్టీ అధిష్ఠానానికి ప్రతిపా దించాలనిఅన్నారు.పటిష్టమైన ఓబీసీ కమిటీల నిర్మాణం ద్వారా పార్టీని గ్రామస్థాయి నుంచి మరిం త బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై సమర్థవంతం గా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమా వేశంలో జిల్లా ప్రధాన కార్య దర్శి ఎండి. సలీం, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణ య్య, మాజీ మండల అధ్య క్షుడు కె. నరహరి, దామర గిద్ద మండల అధ్యక్షుడు బర్ల హన్మంతు,కృష్ణయ్య, సుభాష్ గౌడ్,జట్రం లక్ష్మయ్యగౌడ్,వెంకట్రాములు, రవికుమార్ చారి, బండి. అనంద్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు

## బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్

## బకాయిల విడుదల కోసం బీజేవైఎం నిరాహార దీక్ష



నారాయణపేట ఆగస్టు 29:విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు అని వెంటనే ఫీజు బకాయి, స్కాలర్ షిప్లు చెల్లించాలని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు కొండా సత్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పెండింగ్ లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలనీ బి జె వై ఎం జిల్లా అధ్యక్షుడు భరత్ కోరారు. తెలంగాణ ప్రభు త్వం పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ భార తీయ జనతా యువమో ర్చా నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఒక రోజు నిరాహార దీక్ష కార్యక్ర మం నిర్వహించారు.విద్యార్థుల విద్యకు సంబం ధించిన ఫీజు రీయింబ ర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, వారి కుటుం బాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కార్యక్రమం లో నాయకులు ప్రస్తావిం చారు. ప్రభుత్వం బకాయిల విడుదలపై చర్యలు తీసుకో వాలని వారు కోరారు. విద్యార్థుల సమస్యలపై నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని, ఫీజు రీయింబ ర్స్‌మెంట్ బకాయిల అంశం పై నాయకులతో కలిసి చర్చించారు.కార్యక్రమంలో బీజేవైఎం పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ నోటీసులుకు సమాధానం గడువు పెంచాలి

## కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట ఆగస్టు 29: ముసాయిదా ఓటర్ లిస్టు లో పేరు లేని వారికి పూర్తి వివరాలు ఇవ్వని వారికి ఎన్నికల సంఘం నోటీసు లు ఇచ్చిందని కానీ సమా ధానం ఇచ్చేందుకు గడువు తక్కువ ఉండ డంతో ప్రజ లు నోటీసులకు సమాధా నం ఇచ్చే అవకాశం లేకుం డా పోయిందని కేంద్ర ప్రభు త్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకట నలో పేర్కొన్నారు.ఇప్పటికే నోటీసులు ఇవ్వడం జరిగిం దని, ఇచ్చిన పూర్తిగా ప్రజల కు సరిపోదని అన్నారు. ఎందుకంటే వలసలు పోయిన వారు ఉన్నారని ఎస్ ఐ ఆర్ నోటీ సుల గడువును పెంచాలని ఎన్నికల సంఘాన్ని కోరా రు. ఒకవేళ వారు వచ్చి వారికి సమర్పించాల్సిన పత్రాలు ఇవ్వాలంటే ముంబై, హైదరాబాద్ బెంగళూర్ లాంటి ప్రాంతా ల్లో ఉన్నవారు రావడానికి రోజులు పడుతుందన్నారు. దాంతో ఇచ్చిన గడువు పూర్తిగా సరిపోదని అన్నా రు.ఎన్నికల సంఘం సమా ధానం ఇచ్చేందుకు మరింత గడువు పెంచాలని కోరారు,

## నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసన




నారాయణపేట ఆగస్టు 29:ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలనీ టి జీ ఈ జే ఏ సి పిలుపు మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో కృష్ణా మండలంలో శనివారం నిరసన తెలిపారు. తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పి ఆర్ సి, డి ఏ లు ప్రకటిం చకుండా మేనిఫెస్టోలో పెట్టిన సిపిఎస్ రద్దు 317 జీవో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు నేటికీ న్యాయం చేయకపోవడాన్ని మూడు నెలలు కావచ్చునా నేటికీ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమును సరిగ్గా అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా నిరసించారు.ఈ సందర్భం గా జేఏసీ నాయకులు వై.జనార్ధన్ రెడ్డి,రాంగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సీ,డి ఏ లు ప్రకటన,సి పి ఎస్ రద్దు చేయాలనీ డిమాండ్ చేశా రు.ఈ కార్యక్రమంలో నారా యణపేట జిల్లా జేఏసీ అడిషనల్ సెక్రటరీ జనరల్ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్ధన్ రెడ్డి,జేఏసీ కో చైర్మన్ ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు రామ్ గోపాల్, రెవిన్యూ ఉద్యోగసంఘం నాయకులుశ్రీశైలం,పంచాయతీ కార్యదర్శులు మహేష్,రాజు పి అర్ టి యు రాష్ట్ర అసోసియేట అధ్యక్షులునరేందర్,బాలరాజు , మాగనూర్ మండలం అధ్యక్షులు బలరాం కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, గౌ.అధ్య క్షులు శివరాజ్ అసోసియేట్ అధ్యక్షులుఅనిల్ కుమార్, తయాప్ప,డి టి ఎఫ్ నాయ కులు అశోక్ నర్సింహా, శంక్రప్ప,వీరేష్,సహీన్,లక్ష్మీదేవి,రంగారావు,గీత,షబానా,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి.

**విద్యార్థుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట.**

**నవాబ్ పేటలో విద్యార్థులకు షూ,టై,బెల్టులు పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.**

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.**




లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 29.జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న షూ,టై, బెల్ట్ లను జడ్చర్ల శాసనసభ్యులు జనం పల్లి అనిరుద్ రెడ్డి శనివారం రోజు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, యూనిఫామ్, షూ తదితర సామాగ్రిని ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నవాబుపేట మండల కేంద్రంలో పేద, అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "కోట్ల మణిపూసలు"

"గురువే పరమేశ్వరుడు
చదువులకే శుభకరుడు
వెలుగు లిచ్చి శిష్య వరుల
జీవితాన పురహరుడు"!

(2)
"గంధముల సువాసనలు
ఫల భక్ష్యమ్ముల రుచులు
రాబంధులకు తెలియునా?
నెమలి నాట్య శాస్త్రములు"

(3)
మాటతోడ మనిషి యగును
చదివితె సంసిద్ధు డగును
తెలిసిన విషయాల నెల్ల!
రాయగ పరిపూర్ణు డగును!

(4)
దేవుడే మనకు తోడు
ఊరకెందు కున్నాడు?
'కర్మ ఫలం' తప్పదంటు
తాను మిన్న కున్నాడు!

(5)
ఆడిన మాటను దప్పిన
గాడిద నీవని తిట్టిన
ఏమి లాభ మున్నది?
కుటిల రాజకీయంబున!

(6)
తన బాధను అమ్మలేదు
మనశ్శాంతిని కొనలేదు
సంపదెంత యున్న గాని
'కర్మ ఫలం' ఆపలేదు!

(7)
"ఆనందం పంచుకో
నమ్మకాన్ని పెంచుకో!
స్నేహమనే సుగుణాన్ని
మనసు నందు దాచుకో"!

(8)
"భర్తకు భార్య తోడుగ
భార్యకు భర్త నీడగ
కలిసి మెలిసి యుండాలి
అన్యోన్య దంపతులుగ "!

దయానందం కోట్ల
రిటైర్డ్ టీచర్, షాద్ నగర్
99484 33922 ??



## జగిని సక్కు బాయి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్లగొండ పట్టణంలోని ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త జగిని వెంకన్న తల్లి జగిని సక్కు బాయి మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.జగిని వెంకన్న కి , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, జగిని సక్కు బాయి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర చీమా ఆధ్వర్యం లో నేషనల్ స్పోర్ట్స్ డే డ తెలుగు భాషా దినోత్సవం





మధిర,ఆగస్టు,29: లోకల్ గైడ్:ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ఈరోజు నేషనల్ స్పోర్ట్స్ డే మరియు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ +.శంకర్ గారు మాట్లాడుతూ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకుంటున్నాము. భారతదేశానికి 1928, 1932, 1936 ఒలింపిక్స్ లో హాకీ స్వర్ణ పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. తెలుగు అధ్యాపకులు = లత మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ. శౌరయ్య కృష్ణ, కృష్ణ, సాంబయ్య, గురవయ్య, విక్రమ్, దేవదాస్, లాలయ్య కొండలరావు అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం: టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తికి ఘన సన్మానం



ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో క్రీడారంగానికి విశేష సేవలందిస్తున్న వివిధ క్రీడా విభాగాల కోచ్‌లను ఘనంగా సత్కరించారు.జిల్లాలో టేబుల్ టెన్నిస్ క్రీడాభివృద్ధికి విశేష కృషి చేస్తూ, ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో తీర్చిదిద్దుతున్న ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి, ప్రముఖ కోచ్ వి.ఎస్.ఎస్. సాంబమూర్తిని ఉత్తమ కోచ్‌గా అభినందిస్తూ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి (డీవైఎస్‌ఓ) టి. సునీల్ కుమార్ రెడ్డి ఘనంగా సత్కరించారు. శాలువా, జ్ఞాపికతో ఆయనను ప్రత్యేకంగా గౌరవించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో టేబుల్ టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేయడంలో సాంబమూర్తి పాత్ర ఎనలేనిదని, నిరంతర సాధనతో క్రీడాకారులను ఛాంపియన్లుగా మలుస్తున్నారని ప్రశంసించారు.అనంతరం జిల్లా క్రీడాధికారి టి. సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి (క్రిష్ణార్ బాబు , జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎ+బి) కార్యదర్శి జి. రామారావు, ఎల్.సి.టి బోర్డు మెంబర్ మరియు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గోవిందరెడ్డి తదితరులు సాంబమూర్తి సేవలను కొనియాడారు. క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీస్తూ ఖమ్మం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువస్తున్న కోచ్‌లందరికీ వారు సాముహికంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కోచ్‌లకు జరుగుతున్న ఈ ఘన సత్కారాన్ని, క్రీడా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా విభాగాల సీనియర్ కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## భూ సమస్య పరిష్కారం చూపించి రైతులకు పట్టాలు అందించడం చారిత్రాత్మక నిర్ణయం.

దశాబ్దాల భూ సమస్యకు పరిష్కారం.. రైతులకు పట్టాదారు పాస్‌బుక్‌లు.

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్‌లో నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న 9 గ్రామాల భూ సమస్యకు పరిష్కారం చూపించి రైతులకు పట్టాలు అందించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. భూమి పట్టాతో రైతుకు హక్కు, ఇందిరమ్మ ఇంటితో కుటుంబానికి ఆత్మగౌరవం కలుగుతుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని, కేంద్రం నుంచి నిధులు వచ్చినా రాకపోయినా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గుడిసె లేని తెలంగాణే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామని, రైతు భరోసా కింద వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని పేర్కొన్నారు.అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, ఇళ్లు, మౌలిక వసతుల అభివృద్ధిని ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హామ్ విధానంలో రూ.36 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

## గిడుగు రామమూర్తి పంతులు సేవలను స్మరించుకున్న లయన్స్ క్లబ్



లోకల్ గైడ్ ఆమనగల్లు:ఆగస్టు 29, గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని రంగారెడ్డి జిల్లాతలకొండపల్లి లోని అక్షర స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాష అభివృద్ధికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.తెలుగు భాషను ప్రజలకు మరింత సులభంగా, సహజంగా అందించేందుకు గిడుగు రామమూర్తి పంతులు చేసిన వ్యావహారిక భాషోద్యమం తెలుగు భాషా చరిత్రలో చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. గ్రాంథిక భాషకు బదులుగా ప్రజలు నిత్యజీవితంలో మాట్లాడే సరళమైన వ్యావహారిక తెలుగును ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే భాషలో విద్యాబోధన కు ఆయన విశేష కృషి చేశారని తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనం, మాతృభాష పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. భావితరాలకు తెలుగు భాషను సజీవంగా అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాతృభాషపై విద్యార్థులు గర్వం కలిగి, తెలుగు భాషను నిత్యజీవితంలో విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ క్లబ్ సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, లయన్ డి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గిడుగు రామమూర్తి పంతులు చూపిన మార్గంలో సరళమైన, సహజమైన తెలుగును ఉపయోగిస్తూ భావితరాల్లో మాతృభాషపై అభిమానం పెంపొందించాలని కోరారు. విద్యార్థులు తెలుగును కేవలం ఒక పాఠ్యాంశంగా కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా భావించాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అఖిల, రాధిక, స్వాతి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణకాంత్, దీప్తి, మమత, లక్ష్మి, ఉమాదేవి, స్కూల్ స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు ధృతిక, పరమేష్ తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజుల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని

ఫీజు బకాయి జజెబి లడాయి దీక్షలో పాల్గొన్న పర్వతాపూర్ గ్రామసర్పంచ్ బోయ అశోక్

మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీ కాంతరెడ్డి.






లోకల్ గైడ్ న్యూస్ 29 కొందుర్గ్. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజుల కోసం పోరుబాట అనే పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కేంద్రంలో ఫీజు బకాయి బీజేపీ లడాయి అనే నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారితో కలిసి పాల్గొనడం జరిగింది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులకు సంబంధించిన 15000 కోట్ల రూపాయల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిజెపి రంగారెడ్డి జిల్లా శాఖ తరపున డిమాండ్ చేయడం జరిగింది విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ విడుదల చేయకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ బోయ అశోక్ మాజీ సర్పంచ్ బాల్వంత్ రెడ్డి వివిధ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది

## బాధితుల వద్దకే వెళ్లి ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట ఆగస్టు 29:నారాయణపేట జిల్లా పరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు, పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్న వారి వద్దకే వెళ్లి ఆన్‌సైట్‌లో ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసు అధికారులను టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తమకు ఏదైనా సమస్యలు, ఇబ్బందులు లేదా నేరానికి సంబంధించిన ఫిర్యాదులు ఉంటే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో అక్కడికక్కడే ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలి అని ఆయన తెలిపారు.ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు, గాయపడిన బాధితులు, పిల్లలు/మైనర్లు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు, అలాగే దూరప్రాంతాల్లో ఉన్న బాధితులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.బాధితుల భద్రత, గౌరవం, గోప్యతకు ప్రాధాన్యమిస్తూ ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రజలకు పోలీస్ శాఖ పై నమ్మకం మరింత పెరిగేలా ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి అని ఎస్పీ తెలిపారు.

## ఫీజుల బకాయి--బీజేపీ లడాయి నిరసన దీక్ష

రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన అందె బాబన్న



( లోకల్ గైడ్ షాద్ నగర్ )విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన "ఫీజుల బకాయి--బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ చేపట్టిన నిరసన దీక్షకు షాద్‌నగర్ బీజేపీ ఇన్‌చార్జ్ అందె బాబన్న, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

# క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి..

హనుమకొండను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా అడుగులు...

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని...

హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు29(లోకల్ గైడ్ న్యూస్):క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు కల్పనకు చర్యలు,హనుమకొండ, విద్య, వైద్యం, క్రీడారంగాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, హనుమకొండ లో క్రీడా మౌలిక వసతులను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి ఈ ప్రాంతాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం హనుమకొండలో అభివృద్ధి చేసిన స్విమ్మింగ్ పూల్‌ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా




కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో పునర్నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న బ్యాడ్మింటన్ స్టేడియంను ప్రారంభించారు.జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్, హనుమకొండ జేఎన్ఎస్ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృత సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వరంగల్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.గత రెండున్నరేళ్లలో వరంగల్, హనుమకొండ జిల్లాల్లో విద్య, వైద్యం, క్రీడలు, మౌలిక వసతులు తదితర రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. జేఎన్ఎస్‌లో క్రీడాకారుల కోసం కల్పించిన ఆధునిక సదుపాయాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులకు సూచించారు.క్రీడాకారులకు అవసరమైన మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే ఉన్న ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడంతో పాటు స్పోర్ట్స్ స్కూల్‌కు సొంత భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.వరంగల్ ప్రాంతం క్రీడాకారులకు పుట్టినిల్లుగా గుర్తింపు పొందిందని, ఇక్కడి నుంచి అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి, రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ప్రస్తుత తరం క్రీడాకారులు కూడా క్రమశిక్షణ, పట్టుదలతో శిక్షణ పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.క్రీడల్లో సాధించే ప్రతి విజయం క్రీడాకారుడి వ్యక్తిగత విజయమే కాకుండా కుటుంబానికి, ప్రాంతానికి, జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభతో హనుమకొండ జిల్లా పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన రోజే తమకు నిజమైన బహుమతి అని అన్నారు.రాజకీయంగా విమర్శలు చేసే ముందు గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వాల పనితీరును ప్రజలు బేరీజు వేసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండున్నరేళ్లలో వరంగల్ ప్రాంత అభివృద్ధికి అనేక కీలక ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు, రింగ్ రోడ్, విమానాశ్రయం తదితర అంశాల్లో ముందడుగు పడిందని పేర్కొన్నారు.అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్, ఎస్టిమేట్ ఏర్పాటు, భూసేకరణ తదితర ప్రక్రియలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులకు భూసేకరణపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు.వరంగల్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గత రెండున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్లముందే కనిపిస్తోందని ఎమ్మెల్యే అన్నారు.గత ప్రభుత్వ హయాంలో వరంగల్ ప్రాంతానికి వచ్చిన నిధులు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకువచ్చిన నిధులను ప్రజలు పరిశీలించాలని ఎమ్మెల్యే సూచించారు.మీరు రూ.20 కోట్లు తీసుకువస్తే, మేము రూ.80 కోట్లు తీసుకువచ్చాం. ఎవరు ఎంత అభివృద్ధి చేశారో ప్రజలే నిర్ణయిస్తారు అని అన్నారు.కేవలం విమర్శలు చేయడం, సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల ద్వారా దుష్ప్రచారం చేయడం వల్ల అభివృద్ధి జరగదని, ప్రజల కోసం నిధులు తీసుకురావడం, పనులు ప్రారంభించి పూర్తి చేయడమే ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు.ఉద్యోగులకు సంబంధించిన కొన్ని సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వాటిని తీసుకెళ్లామని, ఉద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.వరంగల్ ప్రాంతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. వరంగల్‌కు మరింత విస్తృతమైన పరిపాలనా, అభివృద్ధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటే ఈ ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.గత రెండున్నరేళ్లలోనే ఇంత అభివృద్ధి సాధించాం. భవిష్యత్తులో మరింత బలమైన పరిపాలనా వ్యవస్థ, కార్పొరేషన్ వంటి అవకాశాలు అందుబాటులోకి వస్తే వరంగల్‌ను ఏ స్థాయిలో అభివృద్ధి చేయవచ్చో ప్రజలు ఆలోచించాలని అన్నారు.అభివృద్ధి అనేది మాటల్లో కాదు, చేతల్లో కనిపించాలి. గత రెండున్నరేళ్లలో ఏం జరిగిందో ప్రజల కళ్లముందే ఉందని, చేసిన పనులే తమకు సమాధానమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన అనంతరం స్పోర్ట్స్, స్విమ్మింగ్ అకాడమీ క్రీడాకారులు స్విమ్మింగ్ చేస్తుండగా ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు పరిశీలించారు. బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్, ఏసీపీ జితేందర్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బ్యాడ్మింటన్ ఆడారు.ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ వెటరన్ క్రీడాకారులు రమణయ్య, కైలాసంలను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జాతీయ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కైలాస్ యాదవ్, ఆఫీసర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, ఏసీపీ జితేందర్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ హనుమకొండ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్ రవీందర్ యాదవ్, మీడియా ప్రతినిధి గద్దం కేశవ మూర్తి, డి వై ఎస్ ఓ ప్రశాంత్ పి తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ పునర్ప్రారంభం కోసం 2014 నుంచే పోరాటం

## ఎంపీ ప్రత్యక్ష సాక్షి.. కేంద్ర మంత్రులను కలిసిలివిన్నవించాం:

### మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29ఆదిలాబాద్: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే సీసీఐ సిమెంట్ పరిశ్రమను పునర్ప్రారంభించాలనే డిమాండ్‌తో సీసీఐ సాధన సమితి చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 21వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న సుమారు 200 మంది బి ఆర్ఎస్/బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆందోళనకారులకు సంఘీభావం తెలిపారు.అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ.. 2014 నుంచే సీసీఐ పరిశ్రమ పునర్ప్రారంభం కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టడంతో పాటు కేంద్ర మంత్రులను కలిసి వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. కేంద్ర మంత్రులు అనంత్ గీతే, నితిన్ గడ్కరీ, పాండే, కుమారస్వామిలను కలిసి సీసీఐ పరిశ్రమ పునర్ప్రారంభ అంశాన్ని వారి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు.అప్పట్లో కేంద్ర మంత్రులు ఆదిలాబాద్ జిల్లాకు వచ్చి మీడియా సమక్షంలో సీసీఐ పరిశ్రమను పునర్ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని జోగు రామన్న గుర్తు చేశారు. అయితే ఎన్నికల్లో బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు గెలిచిన తర్వాత ఆ హామీలను విస్మరించడం బాధాకరమన్నారు. సీసీఐ పరిశ్రమ పునర్ప్రారంభమైతే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కానీ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.దేశవ్యాప్తంగా సిమెంట్ అవసరాలు పెరుగుతున్నాయని, మౌలిక వసతులు, సిమెంట్ రహదారుల నిర్మాణం విస్తరిస్తున్న సమయంలో ఆదిలాబాద్‌లో మూతపడిన సీసీఐ పరిశ్రమను ఎందుకు పునర్ప్రారంభించడం లేదని ప్రశ్నించారు.సీసీఐ పునర్ప్రారంభం కోసం బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచీ పోరాడుతోందని, ఈ విషయానికి ప్రస్తుత ఎంపీ ప్రత్యక్ష సాక్షి అని జోగు రామన్న పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మేధావులు, ప్రొఫెసర్లతో నిర్వహించిన సీసీఐ సాధన సమితి సమావేశంలో వచ్చిన సూచనల మేరకు రిలే నిరాహార దీక్షలతో పాటు భవిష్యత్తులో మరింత కార్యాచరణ రూపొందించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ సీసీఐ పరిశ్రమ పునర్ప్రారంభించేంత వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జోగు రామన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాసం నర్సింగరావు,అలాల్ అజేయ్,మెట్టు ప్రహ్లాద్, చందాల రాజన్న, పరమేశ్వర్, దాసరి రమేష్, దేవన్న, అఖిలేష్,, పురుషోత్తం,మద్దుల ఉషన్,అశోక్ స్వామి, నితిన్, సలీం,ఈశ్వర్ దాస్, కిరణ్, ఆప్ కం గంగయ్య,తదితరులు పాల్గొన్నారు,

## హనుమకొండలో సెప్టెంబర్ 4వ తేదీన శ్రీకృష్ణాష్టమి వేడుకలు.

### కూడా మాజీ చైర్మన్, యాదవ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు29(లోకల్ గైడ్ న్యూస్):గొల్ల,కురుమల సమక్షంలో వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన సుందర్ రాజ్ యాదవ్,యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా లో ప్రతీ ఏటా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నాం అన్నారు.యాదవ వంశానికి చెందిన శ్రీకృష్ణ భగవానుని వేడుకలు జరుపుకోవడం మా అదృష్టం అని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా శ్రీకృష్ణుని భజనలు జరుగుతున్నాయిభగవద్గీత ప్రపంచానికి మార్గదర్శిగా మారిందిఅన్ని దేశాల్లో భగవద్గీత పఠనం జరుపుతున్నారుసెప్టెంబర్ 4న గొల్ల, కురుమలతో కలిసి వైభవంగా వేడుకలు నిర్వహిస్తాం.కాళోజీ కళాక్షేత్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలు ఉంటాయిపార్టీలకు అతీతంగా వేడుక ఉంటుందిమాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసనమండలి ప్రతిపక్ష నేతమధుసూదనాచారి,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరవుతారని తెలిపారు. శ్రీకృష్ణ తత్వాన్ని ప్రజలు అలవర్చుకోవాలి.సెప్టెంబర్ 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు రథయాత్ర ప్రారంభం.రాంనగర్ నుండి కాళోజీ కళాక్షేత్రం వరకు రథయాత్ర జరుగుతుందని చెప్పారు. అనంతరం పవిత్రమైన గోవుల పూజ కార్యక్రమం ఉంటుందన్నారు.శ్రీకృష్ణ భగవానుని పూజ...తొట్లు ఊపే కార్యక్రమం.యాదవ సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే కార్యక్రమాలు.కళాకారుల ఆటా, పాట.అన్ని కులాలను ఈ వేడుకలకు ఆహ్వానిస్తున్నాం అని తెలియజేశారు.శ్రీకృష్ణ పరమాత్ముడు అందరికీ మార్గదర్శి అన్నారు.ఆయనను మనసులో నింపుకుని వేడుకలను విజయవంతం చేస్తాం.అందరి జీవితాలు సుఖ సంతోషాలతో, భగవంతుని ఆశీస్సులతో నిండాలని కోరుతున్నాం అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న యాదవులను ఏకం చేసి రాబోయే రోజుల్లో వేడుకలు నిర్వహిస్తాం అని తెలిపారు.మన కుటుంబ విలువలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి.సమాజంలో భక్తిభావం, మంచిమార్గంలో నడిచేలా ప్రజలను నడిపించేందుకు మా వంతు ప్రయత్నం చేస్తాం: సుందర్ రాజ్ యాదవ్

## జగిని సక్క బాయమ్మ మృతి పట్ల సంతాపం. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.నల్లగొండ నగరం లోని ప్రముఖ వ్యాపారవేత్త జగిని వెంకన్న మాతృమూర్తి జగిని సక్కుబాయమ్మ మరణించడం తో నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ లోని వారినివాసం లో పార్థివ దేహాన్ని సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. జిల్లా గ్రంధాలయ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

## ఆగస్టు 31 సంచార జాతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### సంచార జాతుల హక్కులు, సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి




ఖమ్మం: ఆగస్టు 31 : లోకల్ గైడ్:సంచార జాతుల దినోత్సవం సందర్భంగా సంచార జాతుల హక్కులు, సమస్యలు మరియు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సంచార జాతుల హక్కుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు వల్లెపు సోమరాజు గారు డిమాండ్ చేశారు.సంచార జాతులు తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ కార్యక్రమాల్లో సంచార జాతులకు తగిన ప్రాధాన్యత కల్పించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన ప్రధాన డిమాండ్లుసంచార జాతుల కుటుంబాల సమగ్ర సర్వే నిర్వహించాలి.అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేయాలి.పిల్లలకు విద్య, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ వసతి కల్పించాలి.యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి.సంచార జాతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నోడల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.సంచార జాతుల సంస్కృతి, సంప్రదాయాలు మరియు జీవన విధానాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బత్తుల గోపాల్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు గోగుల ఆది దేవండ్ల వెంకన్న గారు, నాయకులు శ్రీరాములు గారు మాట్లాడుతూ సంచార జాతుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు."సంచార జాతుల హక్కులు కాపాడాలి -- సంక్షేమం అందరికీ చేరాలి -- అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించాలి" అని వారు డిమాండ్ చేశారు.ఆగస్టు 31 సంచార జాతుల దినోత్సవాన్ని కేవలం వేడుకగా కాకుండా, సంచార జాతుల సమస్యల పరిష్కారానికి కొత్త కార్యాచరణకు నాంది పలికే రోజుగా నిర్వహించాలని వారు కోరారు.--- సంచార జాతుల హక్కుల సంఘంఖమ్మం

## సాయి స్పూర్తి ఇంజినీరింగ్ కళాశాల ఓరియంటేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి, ఆగస్టు 29: లోకల్ గైడ్:సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని సాయి స్ఫూర్తి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శనివారం నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్--2026 కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ గారు నూతన విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే జీవితంలో మంచి విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే నిపుణులుగా ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను కూడా పెంపొందించుకోవాలని తెలిపారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు మాట్లాడుతూ.. యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నకేశవ స్వామి ప్రతిష్ఠాపన మహోత్సవం.

- పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ పెద్దలు, భక్తులు
- ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న గాజీపూర్



లోకల్ గైడ్/తాండూర్: పెద్దెముల్ మండలంలోని గాజీపూర్ గ్రామంలో శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి, నాగదేవత ప్రతిష్ఠాపన ఊరేగింపు మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఉదయం శిల్పగృహం నుంచి విగ్రహాలను ఆలయానికి తీసుకువచ్చి జలాధివాసం నిర్వహించనున్నారు. ఈ ఊరేగింపులో గ్రామ పెద్దలు,యువకులు,వృద్ధులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు గ్రామంలో శాస్త్రోక్తంగా వివిధ వైదిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.మొదటి రోజు ఉదయం 7.30 గంటలకు స్వస్తివాచకం, గణపతి పూజ, గోపూజ, పుణ్యవచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, మాతృకా పూజ, నాందీ, అంకురారోపణం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సర్వతోభద్ర మండల దేవతా స్థాపన, వాస్తుపీఠ స్థాపన, నవగ్రహ మండల దేవతా స్థాపన, యోగినీ పీఠ స్థాపన, క్షేత్రపాలక స్థాపన, మండప సంస్కారం వంటి వైదిక కార్యక్రమాలను చేపట్టారు.కావున మిగతా అధ్యాత్మిక మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని గ్రామస్తులు నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ పశుగానబివృద్ధి శాఖ చైర్మెన్ నారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నసీరుద్దీన్, సీనియర్ నాయకులు లాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఈరప్ప,మాజీ ఎంపీటీసీ వెంకటేష్ చారి,గ్రామ యువకులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాండూర్‌కు కేంద్ర మంత్రి రాక. బిజెపి జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్.



లోకల్ గైడ్/తాండూర్: కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నేడు(అద్దివారం) తాండూర్‌లో పర్యటించనున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు యువ రమేష్ కుమార్ తెలిపారు. శనివారం తాండూర్ పట్టణంలోనీ ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వికారాబాద్, పరిగి, తాండూర్ నియోజకవర్గాల్లో బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించేందుకు తన వంతు కృషి చేస్తానని రమేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు,వికారాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ముందుగా అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి పనులను పరిశీలించనున్నారు. అనంతరం వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు.ఆ తర్వాత తాండూర్ మండల పరిధిలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన సాందీపని గురుకుల భవనాన్ని కేంద్ర మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం తాండూర్ పట్టణంలోనీ వీరశైవ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.కావున నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బాలేశ్వర్ గుప్తా, పటేల్ విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ వెలుగులు , ఉచిత విద్యుత్ కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు

### చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం: ఎస్ఈ వెల్లడి

ఖమ్మం,ఆగస్టు29: లోకల్ గైడ్:చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ శ్రీనివాస చారి తెలిపారు. సర్కిల్ పరిధిలోని మొత్తం ఉన్న 806 అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు వెల్లడించారు.అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, ఆటలు, అభ్యసన కార్యక్రమాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో దోహదపడుతుందని ఎస్ఈ తెలిపారు.విద్యుత్ కనెక్షన్లు అందుబాటులోకి రావడంతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలు సక్రమంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. దీంతో చిన్నారులు వేడి, ఉక్కపోత వంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యా, అభ్యసన కార్యక్రమాల్లో పాల్గొనగలుగుతున్నారని తెలిపారు.అలాగే, అంగన్వాడి కార్యకర్తలు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఉపయోగపడుతుందని చెప్పారు. చిన్నారులకు పోషకాహారం తయారీ, తాగునీటి సదుపాయం, పరిశుభ్రత, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత అనుగుణంగా సర్కిల్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడాన్ని సామాజిక బాధ్యతగా భావిస్తోందని ఎస్ఈ తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రం విద్యుత్ వెలుగులతో కళకళలాడేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనపై వరుస నిరసనలు

### ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం: మాజీ మంత్రి జోగు రామన్న



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29ఆదిలాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జోగు రామన్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరుస నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం మండల, పట్టణ స్థాయి నాయకులతో జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు చేపట్టనున్న వరుస నిరసన కార్యక్రమాల వివరాలను నాయకులకు వివరించారు. పట్టణంతో పాటు అన్ని మండలాల్లో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని జోగు రామన్న పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసినా ఎక్కడా వెనకడుగు వేసేది లేదని అన్నారు. ప్రజలుఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.రైతుబంధు, రైతుబీమా, ఎరువుల ధరలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఫీజు రీయింబర్స్‌మెంట్, యూత్ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, మురికివాడల సమస్యలు, గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం, బస్తీ దవాఖానాల పరిస్థితి తదితర అంశాలపై ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని జోగు రామన్న తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో రౌతు మనోహర్, అలాల్ అజయ్, సలీం, లింగారెడ్డి, ప్రమోద్ రెడ్డి, అన్నెల వసంత్, ధమ్మపాల్, సతీష్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్లో మొట్టమొదటిసారిగా ఫిలిం ఫ్యాషన్ అండ్ డిజైన్ స్కూల్ ప్రారంభం

### జిఆర్ కె ఫౌండర్ ఐశ్వర్య రాజేష్




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ సుబేదారి ఫారెస్ట్ ఆఫీసు ఎదురుగా జీకేఆర్ ఎంటర్టైన్మెంట్స్ ఫ్యాషన్ అండ్ ఫిలిం అడమిన్నీ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూవరంగల్ సుబేదారిలో తొలిసారిగా ప్రారంభమైన జీకేఆర్ ఎంటర్టైన్మెంట్స్ ఫ్యాషన్ అండ్ ఫిలిం అకాడమీ ఫౌండర్ గద్దల రాజేష్ కో ఫౌండర్ గౌర్రె ఐశ్వర్య లకు శుభాకాంక్షలు తెలిపి, వారి వ్యాపారాలు విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ఐశ్వర్య రాజేష్ లు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా వరంగల్ లోని హనుమకొండ కాజీపేట ప్రాంతంలో ఫిలిమ్స్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించడానికి ఎంతో సంతోషంగా ఉందని ఈ కోచింగ్ సెంటర్ ద్వారా ఫ్యాషన్ డిజైన్, బాడీ అండ్ మేకప్, మాడ్రన్ ఫిలిం క్లాసెస్ యాక్టింగ్ క్లాసెస్ ఫోటోగ్రఫీ సర్వీసెస్ అందిస్తామని ఈ అవకాశాన్ని వరంగల్ లో ఉండే యాక్టింగ్ పై ఆసక్తి ఉన్న యువతీ, యువకులు, పిల్లలు, పెద్దలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దెల కేశవరావు (జి ఆర్ కె), గద్దల శాంత, గౌర్రె అనిత ప్రసాద్, పాల్సన్ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ కాంగ్రెస్ లో కల్లోలం..! డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ పై తిరుగుబాటు గాంధీభవన్ తరలి వెళ్లిన అసమతి నేతలు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29: ఆదిలాబాద్ జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ పై బోథ్ నియోజకవర్గ నేతలు తిరుగుబాటు చేశారు. డిసిసి అధ్యక్షుడు అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలను వ్యతిరేకిస్తూ బోత్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో అసమ్మతి నేతలంతా శనివారం గాంధీ భవన్ తరలి వెళ్లారు. గత ఏడాదికాలంగా కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆడే గజేందర్, డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ ల మధ్య నివురు గప్పిన నిప్పులా రగులుతున్న విభేదాలు ఒక్కసారిగా బయటప డ్డాయి. పార్టీ సంస్థాగత కార్యకలాపాల్లో డిసిసి అధ్యక్షుడు ఏకప క్షంగా వ్యవహరిస్తూ అసెంబ్లీ ఇన్చార్జి నీ పట్టించుకోవడం లేదనీ పార్టీ శ్రేణులు పడుకుంటున్నారు. ముఖ్యంగా మండల కమిటీల నియామకాల్లో, అనుబంధ కమిటీల పదవుల పందేరంలో, ఇందిరమ్మ గృహాలు, సంక్షేమ పథకాల మంజూరిలో నరేష్ జాదవ్ స్థానిక నేతలను పక్కనపెట్టి తన వర్గానికి కొమ్ముకాస్తున్నారని అస మతినేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసిసి అధ్యక్షుడు తీరువల్ల పార్టీ పరిస్థితి బలహీనంగా మారిందని, ఆయనను పదవి నుండి వెంటనే తొలగించాలని ఆడే గజేందర్ వర్గం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బోత్, గుడిహత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బజా ర్హత్నూర్ మండలాల నుండి వందలాది మంది పార్టీ అసమ్మతి నేతలు కార్యకర్తలు గాంధీభవన్కు తరలి వెళ్లారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి డిసిసి అధ్యక్షుడిపై ఫిర్యాదు చేయనున్నట్టు లు వివరించారు.**

## బోర్గాం(పి) జెడ్పీ హైస్కూల్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 29 : జిల్లాలోని మోపాల్ మండలం బోర్గాం(పి) గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న బోధనా సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోనే ఇతర అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పోలిస్తే అత్యధికంగా ఈ పాఠశాలలో 1120 మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడం, ముగ్గురు ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు వరించడం పట్ల కలెక్టర్ హర్షం వెలిబుచ్చారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్రీడా మైదానం లేదని నిర్వాహకులు తెలుపడంతో, స్కూల్ కు ఆనుకుని ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం, గ్రంథాలయ భవనాలను కలెక్టర్ పరిశీలించారు. వీటిని సమీపంలో మరో చోటికి మార్చేందుకు ఏమైనా అవకాశాలు ఉన్నాయా అన్నది పరిశీలించాలని, దీనివల్ల పాఠశాలకు క్రీడా మైదానం వసతి సమకూరడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణాలకు వీలవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. బడికి ఆనుకుని ఉన్న ప్రైవేట్ స్థలాన్ని సైతం కొంతమేర సేకరించి పాఠశాలను మరింతగా విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతిని సందర్శించి విద్యార్థిని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఫిజిక్స్, మ్యాథ్స్, ఆంగ్లం సబ్జెక్టులను బోధించి, పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు పెన్నులు బహుమతిగా అందజేశారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సర్కారు బడులలో నాణ్యమైన విద్యా బోధనను అందించేందుకు చిత్తశుద్ధితో కృషి. చేయాలని సూచించారు. పిల్లలను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా బయటి ప్రపంచానికి సంబంధించిన విషయ పరిజ్ఞానం కూడా కల్పించాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు. ఏకాగ్రతతో చదువుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే విషయ పరిజ్ఞానం పెంపొందించుకుని ప్రతిభను మెరుగుపర్చుకోవాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, మోపాల్ తహసిల్దార్ రేఖ, ఎం.ఈ.ఓ సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ తదితరులు ఉన్నారు.

## నీట్ (పీజీ) పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 29 : నీట్(పీ.జీ) పరీక్ష కేంద్రాలను కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో నీట్(పీ.జీ) పరీక్షకు 265 మంది అభ్యర్థులు హాజరు కానుండగా, అర్సపల్లిలోని ఏ.వీ ఎంటర్ ప్రైజెస్. మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందర్శించి నిశిత పరిశీలన జరిపారు. పరీక్షా కేంద్రాల్లో సరిపడా కంపూటర్లు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, ఇంటర్నెట్ కనెక్షన్ ఇత్యాది సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలని, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, వైద్య సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. నీట్(పీ.జీ) పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 9.00 గంటల నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకు నీట్(పీ.జీ) పరీక్ష కొనసాగుతుందని, అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీ.ఈ.ఓ అశోక్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, ఏ.సీ.పీ ప్రకాశ్, తహసిల్దార్లు వినయ్ కుమార్, హరికిషోర్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ దీపాల నిర్వహణ ,త్రాగు నీరు సరఫరా,పారిశుధ్య పనులపై చర్చ.

**దోమల బెడద పాడుబడ్డ ఇళ్లు.**

**ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.**



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 29.జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామపంచాయతీలో గ్రామ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సభలో ఒకటో వార్డు సభ్యుడు కొత్తపల్లి మధు గ్రామ సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. ముఖ్యంగా 12వ వార్డులో గత మూడు నెలలుగా వీధి దీపాలు వెలగకపోవడం, దీనివల్ల తాండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గుట్ట నుండి రాగాపురం వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని, దోమల బెడద, పాడుబడ్డ ఇళ్ళు, రోడ్ల సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎవ్వరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం గ్రామపంచాయతీ ఆదాయ వ్యాయాలు, విద్యుత్ దీపాల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, మరియు పారిశుధ్య పనులపై సభ్యులు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి ప్రకాష్, లైన్మెన్ యాదయ్య, వ్యవసాయ శాఖ ఏపీఓ అర్చన, వార్డు సభ్యులు సూర్య ప్రభు, గుడ్ల యాదమ్మ, మాజీ ఏఎంసి డైరెక్టర్ మల్లేష్, చిన్న శంకర్, రైతు సంఘ అధ్యక్షులు బి నర్సింగ్, పీజీ.లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 3న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ... డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కొరకు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలి**

ఖమ్మం, ఆగస్టు -29: లోకల్ గైడ్:తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు రెండు నెలల కాలానికి (జాయిన్ అయిన తేదీ నుండి) తాత్కాలిక ప్రాతిపదికన అందించేందుకు సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ఒకరిని ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్తో పాటు ఎంఎస్ (ఓబీ జీ) ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. వాక్-ఇన్- ఇంటర్వ్యూ సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మం లోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఫీ-2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధృవపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్-ఇన్- ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు.పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు ను సందర్శించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో పరిశీలన



నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 9: ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా నిజామాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దేవేందర్ డివిజన్ నంబర్లు 29, 30, 31, 54లలో శనివారం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు .ఈ సందర్భంగా ఓటర్లకు జారీ చేయబడిన నోటీసుల పంపిణీ , స్వీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించడంతో పాటు, స్వీకరించిన నోటీసుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను కూడా ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఎన్నికల సిబ్బందికి సూచనలు జారీ చేశారు.అదేవిధంగా, ఎన్నికలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను నిర్దేశిత విధానాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## 60 వ రోజు లయన్స్ క్లబ్ 'అన్న దానం'




నారాయణపేట, ఆగస్టు వ 29 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం 60వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలోకొనసాగింది.నారాయణపేట గురురాఘవేంద్ర సేవా సమితి అన్నదా నాన్ని స్పాన్సర్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.స్వామి వివేకానంద పార్క్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవికుమార్ గౌడ్ మాట్లా డుతూ సమా జంలో అవసరమైన వారికి అండగా నిలవడం, సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టాడ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్ష ఏ

నారాయణపేట ఆగస్టు 29:లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఎ ఆధ్వర్యంలో పేద, నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట మల్టిపుల్ కౌన్సిల్ మెంబర్ లయన్ డాక్టర్ హరి నారాయణ భట్టడ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రవికుమార్ గౌడ్ సందర్శించారు.ఈ సంద ర్భంగా ప్రస్తుతం నిర్వహి స్తున్న రెండవ బ్యాచ్ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం, కటింగ్ విధానం, కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్న పద్ధతి తదితర అంశాల గురించి శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.పేద మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తూ, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి ప్రోత్సహిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఎ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డైట్ కళాశాలలో అష్టావధానం



నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 29: మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ డైట్ కళాశాలలో భానోత్ నితిన్ చే శనివారం అష్టావధాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ తిరుక్కోవల్లూరు శ్రీనివాస్ సభా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ గణపతి అశోక శర్మ విచ్చేశారు. గౌరవ అతిథులుగా తల్లావద్దుల మహేష్ బాబు, చిత్కకళ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ప్రాశ్నికులుగా డాక్టర్ గంట్యాల ప్రసాద్ నిషిద్ధాక్షరి,కోకిల నాగరాజు అప్రస్తుత ప్రసంగం ఇతర ప్రాశ్నికులుగా డైట్ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రాశ్నికులు అడిగిన ప్రశ్నలు, అంశాలకు చక చకా పద్యాలను చెప్పి సభికులను సంభ్రమాశ్చర్యాలకు లోను చేశాడు అవధాని నితిన్. విద్యార్థిగా ఉంటూనే అవధానంలో రాణించడం ఎంతో గొప్ప విషయమని ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రశంసించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ గణపతి అశోక శర్మ తన ప్రశిష్యులు అవధానంలో రాణించడం తనకెంతో ఆనందంగా ఉందని కొనియాడారు. నితిన్ ప్రతిభను తల్లావజఝుల మహేష్ బాబు మెచ్చుకున్నారు.కోకిల నాగరాజు అప్రస్తుత ప్రసంగంలో వేసిన ప్రశ్నలకు సభికులు ప్రేక్షకులు ఎంతో ఆనందాన్ని పొందారు.ప్రాశ్నికులు అడిగిన ప్రశ్నలకు అవలీలగా పద్యాల రూపంలో సమాధానం ఇచ్చిన అవధాని భానోత్ నితిన్ ని అక్కడున్న ప్రతి ఒక్కరు అభినందనలతో కూడిన చప్పట్ల వర్షం కురిపించారు. "మాతృభాషా దినోత్సవాన్ని" పురస్కరించుకొని మాతృభాష పరిరక్షణ ఈ కార్యక్రమం జరగడం చాలా ఆనందంగా ఉందని సభికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతాంశాలకు సంబంధించిన మట్టిగణపతులతో పర్యావరణ పరిరక్షణ,ఆదర్శ ఉపాధ్యాయులు,వానలు రావాలి, తెలుగు భాషా పరిరక్షణ వంటి అంశాలపై ప్రాశ్నికులు అడగగా అవధాని ఆశువుగా పద్యాలు చెప్పి ఆనందింపజేశాడు.ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల లెక్చరర్లు,సంజీవరావు, డాక్టర్ అన్నం దాస్ జ్యోతి, అరవిందు, ప్రతిభ,రమేశ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమిపూజ రూ.2 లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో పనులకు శ్రీకారం



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 29:ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ వార్డు సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు.గౌరవ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సి.ఎస్.ఆర్. నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరు కావడంతో గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కావడం విద్యార్థులు, నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, పుస్తక ప్రియులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు విజ్ఞానాన్ని అందించే కేంద్రంగా గ్రంథాలయం అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్, దేవేందర్, సీతారాం, జయందర్, కవిత, మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలి.
## - 8వ వార్డు కౌన్సిలర్ జావిద్.
## - మున్సిపల్ కమిషనర్‌కు కౌన్సిలర్ జావీద్ వినతి.



లోకల్ గైడ్/తాండూరు: తాండూరు మున్సిపాలిటీలో పారిశుధ్య పనులకు సంబంధించిన ఖర్చులు, కొనుగోలు చేసిన సామగ్రి, కాంట్రాక్టర్లు, కార్మికుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని మున్సిపల్ కౌన్సిలర్ ఎండి. జావీద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు.మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ కోసం ఇప్పటివరకు ఎన్ని పనులు చేపట్టారు, వాటికి ఎంత నిధులు ఖర్చు చేశారు, అవసరమైన సామగ్రిని ఎంత మొత్తంలో కొనుగోలు చేశారు అనే వివరాలను పూర్తిగా అందించాలని కోరారు. ముఖ్యంగా బ్లీచింగ్ పౌడర్ తదితర పారిశుధ్య సామగ్రి కొనుగోలు, వినియోగానికి సంబంధించిన వివరాలను వెల్లడించాలని పేర్కొన్నారు.అలాగే పారిశుధ్య పనులకు సంబంధించి ఎంతమంది కాంట్రాక్టర్లను నియమించారు, వారి ద్వారా ఎంతమంది కార్మికులు పనిచేశారు, వారికి అందించిన సామగ్రి ఏమిటి, ఇందుకోసం చేసిన మొత్తం ఖర్చు ఎంత అనే వివరాలను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలని జావీద్ కోరారు.మున్సిపాలిటీ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు పారిశుధ్య పనులపై జరిగిన వ్యయం, పనుల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ప్రజలకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు.

## కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సఖి సురక్షిత పై మహిళ సంఘాలకు అవగాహన సదస్సు.







వాజేడు లోకల్ గైడ్ :- ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం లో గల అయ్యవారిపేట గ్రామంలో సఖి సురక్షతపై స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలందరికీ కాపేడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఉర్దు రాజు,ఆదేశాల మేరకు యొక్క సదస్సుకు ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్, సి డబ్ల్యూ ప్రేమలత మేడం గారు మాట్లాడుతూ మన జిల్లాలోప్రతి రోజు ఏదో ఒక చోట బాలికలు, స్త్రీలు ఎదుర్కోంటున్న వివిధ రకాల హింసల నుండి రక్షణ కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన కేంద్రమే సఖి సెంటర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా మహిళలు, బాలికల కొరకు రక్షణ కవచంగా 181 హెల్ప్ లైన్ షి టీమ్స్, డివిసెల్ లాంటి అనేక సంస్థలను ఏర్పాటు చేసి బాలికలు, మహిళ రక్షణకు భరోసా కల్పిస్తున్నది. గత 20 సంవత్సరాలుగా స్త్రీలు, బాలికల హక్కుల కోసం పనిచేస్తున్న సఖి సురక్షిత కేంద్రాలుప్రస్తుత సమాజంలో స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ రకాల వేధింపులు, గృహ హింసల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించడానికి సఖి సెంటర్ కృషి చేస్తుంది. గృహ హింస, పని చేసే చోట లైంగిక వేధింపులు, స్త్రీలు, పిల్లల అక్రమ రవాణ, విద్యా సంస్థలలో లైంగిక వేధింపులు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు మొదలగు హింసల నుండి రక్షణ కల్పించడము, వారికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను ఒకే చోట నుండి అందించడం సఖి సెంటర్ ప్రత్యేకత, హఠాత్తుగా కట్టుబట్టలతో ఇళ్ళ నుండి బయటికి వచ్చిన బాధిత స్త్రీల కోసం 0-5 రోజుల వరకు తాత్కాలిక వసతి, వారికి అవసరమైన వైద్య సేవలు, వారి తరుపున కేసులు నమోదు, నష్ట పరిహారం, ఎఫ్.వి.ఆర్ చేయించడం లాంటి సదుపాయాలను బాధిత స్త్రీలకు అందించి, వారు ఎదుర్కొంటున్న హింసల నుండి రక్షణ కల్పించడమే సఖి సెంటర్ ప్రధాన ఉద్దేశ్యం.ఈ సేవలన్నింటిని అందించడానికి సఖి సెంటర్లో పూర్తి స్థాయి నైపుణ్యం కలిగిన సిబ్బంది 24 గంటలు, 7 రోజులు అందుబాటులో ఉంటారు. ఒకసారి బాధిత స్త్రీ సఖి సెంటరకు వస్తే సఖి సెంటర్ అన్ని వేళలలోను ఆమెకు తోడుగా ఉంటుంది. మహిళా సంఘాలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం అయ్యవారిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం బెనిని, ధర్మవరం సర్పంచు సుమతి, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యదర్శి సల్లూరి సతీష్, గారి ఆధ్వర్యంలో అయ్యవారిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ నేర్చుకున్న రెండవ బ్యాచ్ 24 మందికి ప్రతి ఒక్కరికి కాపాడు స్వచ్ఛత సంస్థ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ పంపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి. సఖి సురక్షిత ప్రాజెక్టు నుండి కల్పన,మేడం గారు కూడా పాల్గొనడం జరిగింది.వెంకటాపురం మండలకోఆర్డినేటర్ గొంది హనుమంతు, వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేశ్వరరావు, వాజేడు,వెంకటాపురం.యాని మేటర్స్ స్వరూప, రమాదేవి, భాస్కరు, ఉష, ఇందిరా, పద్మ, సుజలా, ప్రసాద్, దీపక. స్వయం సహాయక సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**అధికారులకు అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి ఆదేశం**

**కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో పర్యటన**

**కలెక్టర్ ను స్వాగతించిన పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**



కొత్తూరు ఆగస్టు 29 (లోకల్ గైడ్)గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి అధికారులను ఆదేశించారు. శనివారం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో ఆమె పర్యటించి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. కలెక్టర్ ను స్వాగతించిన పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ గ్రామ పర్యటనలో ఆమె వెంట ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, పల్లె ప్రకృతి వనం, నర్సరీల నిర్వహణపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీల్లో మొక్కల సంరక్షణతో పాటు వాటి పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, చిన్నారులకు పౌష్టికాహారం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి ఆదేశించారు.

## గోవు అంజమ్మ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సంతాపం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )నందిగామ మండలం రంగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోవు అంజమ్మ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. గోవు అంజమ్మ మృతి విషయం తెలుసుకున్న అంజయ్య యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి, ప్రజా సేవకు గోవు అంజమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆమె మృతి కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు తీరని లోటని అన్నారు. గోవు అంజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నీట్-పీజీ పరీక్ష కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో సెక్షన్ 163 అమలు



సిద్దిపేట, ఆగస్టు 29(లోకల్ గైడ్):ఈనెల 30వ తేదీ ఆదివారం నిర్వహించనున్న నీట్ -పీజీ 2026 పరీక్ష నేపథ్యంలో జిల్లాలోని రెండు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బిఎన్ఎస్ఎస్--2023 సెక్షన్ 163 నిబంధనలను అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 30న ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు లేదా పరీక్షా ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ ఇంజనీరింగ్ కళాశాల, వెరిటాస్ అండ్ విర్టస్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం, కర్రలు, కత్తులు, లాఠీలు, ఆయుధాలు లేదా ఇతర హానికరమైన పరికరాలు కలిగి ఉండడం, చట్టవిరుద్ధంగా గుమికూడడాన్ని నిషేధించినట్లు తెలిపారు.అదేవిధంగా పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలోని జిరాక్స్ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాలను పరీక్ష సమయం వరకు మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు ప్రజలు, విద్యార్థులు, నిర్వాహకులు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి.

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.

విద్యార్థులు సవాళ్లను స్వీకరించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కేంద్రీయ విద్యాలయాలలో చిన్న వయసు నుంచే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అభినందనీయమని,జీవితంలోని ప్రతి రంగంలోను నాయకత్వ లక్షణాలు అవసరమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు తెలిపారు.శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట కేంద్రీయ విద్యాలయంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా




నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 5,6 సంవత్సరాల వయసు నుండి పిల్లలలో నాయకత్వ లక్షణాలు,సృజనాత్మకత,క్రమశిక్షణ,బాధ్యతాయుత భావనలను పెంపొందించాలని తెలిపారు.కేంద్ర విద్యాలయాల విధానం దేశవ్యాప్తంగా విద్యార్థులకు బహుభాషా,బహుసాంస్కృతిక,బహుప్రాంతీయ వాతావరణాన్ని కల్పిస్తుందని,కుల,మత,ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు,సహాయక వాతావరణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.విద్య కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకూడదని క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు.విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబంతో పాటు తమ గ్రామం,మండలం,నియోజకవర్గం,జిల్లా,దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను మంచి విద్యాసంస్థలలో చదివిస్తున్నారని విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు తమ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా స్వీకరించి,సరైన మార్గంలో పయనిస్తు తమ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.గతంతో పోల్చితే కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం సంతోషంగా ఉందని,ప్రస్తుతం 600మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు.వివిధ సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఒకే వేదికపై కలిసి చదువుకోవడం,పరస్పరం నేర్చుకోవడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.పాఠ్యాంశాలతో పాటు క్రీడలు,సంగీతం,నృత్యం,చిత్రలేఖనం,సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులలో సమగ్ర వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.పాఠశాల జీవితం భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసే వేదిక అని తెలిపారు.జీవితంలో లక్ష్యాలను సాధించడం కొరకు సరైన మార్గంలో పయనించడం అత్యంత ముఖ్యమని తెలిపారు.విద్యతో పాటు సంగీతం,నృత్యం,క్రీడలు,చిత్రలేఖనం,సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ రంగాలలో పాల్గొనడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని ఆయన తెలిపారు.

# రాజీ పడదగ్గ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోండి: జిల్లా సెషన్స్ జడ్జి ఆర్. సుదర్శన్




సిద్దిపేట, ఆగస్టు 29(లోకల్ గైడ్):సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకొని రాజీ పడదగ్గ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని జిల్లా సెషన్స్ జడ్జి ఆర్. సుదర్శన్ సూచించారు.శనివారం సిద్దిపేట జిల్లా కోర్టులో జిల్లా సెషన్స్ జడ్జి ఆర్. సుదర్శన్, జిల్లా అదనపు న్యాయమూర్తి జయప్రసాద్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్యతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ 12న సిద్దిపేట జిల్లా కోర్టుతో పాటు దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులను ఇరుపక్షాల అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని, కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 756 కేసులు పరిష్కరించగా, మోటార్ వాహనాలకు సంబంధించిన కేసుల్లో రూ.92.26 లక్షల నష్టపరిహారం, బ్యాంకు కేసుల్లో రూ.30.32 లక్షల సెటిల్‌మెంట్ జరిగినట్లు తెలిపారు. జూన్‌లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 814 కేసులు పరిష్కరించగా, మోటార్ వాహనాల కేసుల్లో రూ.78.65 లక్షల నష్టపరిహారం, బ్యాంకు కేసుల్లో రూ.5.77 లక్షల సెటిల్‌మెంట్ జరిగినట్లు వివరించారు.అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పోక్సో కేసుల్లో బాధితులకు రూ.25 లక్షల అవార్డు మంజూరు కాగా, అందులో రూ.4 లక్షలు అందించినట్లు తెలిపారు.సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించేందుకు 1,776 కేసులను గుర్తించామని, ఇప్పటికే 518 మందికి నోటీసులు జారీ చేశామని చెప్పారు. అలాగే చెక్ బౌన్స్‌కు సంబంధించిన 1,323 కేసులను గుర్తించి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించుకుని లబ్ధి పొందాలని జిల్లా సెషన్స్ జడ్జి ఆర్. సుదర్శన్ సూచించారు.

# యు.జి.సి.-నెట్ ఫలితాల్లో నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ విద్యార్థుల ప్రభంజనం



నల్లగొండ, ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. యు.జి.సి.-నెట్ ఫలితాల్లో నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయదుందుభి మోగించారు. ఫోరమ్‌కు చెందిన పలువురు విద్యార్థులు నెట్‌లో ఎకనామిక్స్ విభాగంలో అర్హత సాధించడం పట్ల ఫోరమ్ అధ్యక్షులు డా. అక్కెనపల్లి మీనయ్య హర్షం వ్యక్తం చేశారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత సాధించిన విద్యార్థులు1. జి. కృష్ణ2. బి. భార్గవి3. కె. కోటేష్4. జి. రాకేష్ పీహెచ్‌డీ ప్రవేశానికి అర్హత సాధించిన విద్యార్థులు5. డి. మమత6. ఎం. పిచ్చయ్య7. పటేల్ గోదావరి8. ఎస్. కిరణ్ కుమార్9. టి. సవిత10. అనూష నన్నెబోయిన ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు డా. అక్కెనపల్లి మీనయ్య మాట్లాడుతూ, విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర కృషి, పట్టుదలతో పాటు నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ అందిస్తున్న నాణ్యమైన శిక్షణ, నిరంతర మార్గదర్శకత్వం ఈ విజయానికి దోహదపడ్డాయని తెలిపారు.జాతీయ స్థాయి పోటీ పరీక్ష అయిన యు.జి.సి.-నెట్‌లో ఫోరమ్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్‌కు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత సాధించిన విద్యార్థులు ఉన్నత విద్యా రంగంలో తమ ప్రతిభను చాటాలని, పీహెచ్‌డీ ప్రవేశానికి అర్హత సాధించిన విద్యార్థులు పరిశోధన రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విజయం సాధించిన విద్యార్థులను నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ అధ్యక్షులు, అధ్యాపకులు, నిర్వాహకులు సహ విద్యార్థులు అభినందించారు.భవిష్యత్తులో కూడా ఆర్థికశాస్త్ర విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ, పరీక్షా మార్గదర్శకత్వం అందిస్తూ నెట్ , జే ఆర్ఎఫ్, పి .హెచ్డి వంటి ఉన్నత విద్యా అవకాశాలను సాధించేలా ఫోరమ్ కృషి కొనసాగిస్తుందని డా. మీనయ్య తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందికి సోమవారం వరకు అవసరమైన శిక్షణ అందించి, శిక్షణ అనంతరం బుధవారం నుంచి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫార్మ్‌లకు సంబంధించిన ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయడంతోపాటు, మండల స్థాయి వరకు పనులను సమన్వయంతో పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఈఆర్ఓ కార్యాలయాల పరిధిలో క్లస్టర్ స్థాయిలో సిబ్బందికి బాధ్యతలు కేటాయించి, అవసరమైన ప్రాంతాల్లో అదనపు బృందాలను ఏర్పాటు చేసి కార్యాలయం నుంచి పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే, పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో అవసరమైన సమన్వయం, బాధ్యతల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగును చాటిన గిడుగు బాటలో నడవాలి

## ఆమనగల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

వ్యవహారిక భాషా ఉద్యమానికి గిడుగు రామమూర్తి పంతులు చేసిన సేవలు చిరస్మరణీయం



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 29:ఆమనగల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీపాద శార్వాణి అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగు రచయిత, భాషా శాస్త్రవేత్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రాంథిక భాష ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి, సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యే వ్యవహారిక భాషా ఉద్యమానికి గిడుగు రామమూర్తి పంతులు చేసిన కృషి చారిత్రాత్మకమని పేర్కొన్నారు.ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా గిరిజన సవర భాష అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఆదర్శనీయమన్నారు. తెలుగు భాష జ్ఞాన సంపాదనకు చక్కటి సాధనమని, “దేశభాషలందు తెలుగు లెస్స” అనే నానుడి తెలుగు భాష గొప్పతనాన్ని చాటుతుందని అన్నారు.మాతృభాష తెలుగులోని తీయదనం, భాషా సౌందర్యం ఎంతో గొప్పవని, విద్యార్థి దశ నుంచే తెలుగు భాషపై ఆసక్తిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. మాతృభాష పరిరక్షణ, అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు బొల్గం శ్రీవాణి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాఖీతో సోదర భావం చాటిన విజయలక్ష్మి.

## - రాఖీ పౌర్ణమి సందర్భంగా తాండూర్‌లో ఆత్మీయ వేడుకలు.




లోకల్ గైడ్/తాండూర్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి యాదవ్ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని మినీ భూకైలాస్ ఫంక్షన్ హాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సోదరులందరికీ విజయలక్ష్మి రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రాఖీ బంధం ద్వారా పరస్పర ఆప్యాయత, గౌరవం, సోదర భావం మరింత బలపడతాయని పేర్కొన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదర భావంతో మెలగాలని ఆమె ఆకాంక్షించారు. రాఖీ కట్టిన సందర్భంగా సోదరులు కూడా విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

# మన వేదిక జర్నలిస్ట్ కోటగిరి దైవదినమ్ 77వ పుట్టినరోజు వేడుకలు



ఉమ్మడి నల్లగొండ ప్రతినిధి లోకల్ గైడ్ 29 /08/26 మన వేదిక సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్ కోటగిరి దైవాదినమ్ గారి 77వ పుట్టినరోజు సందర్భంగా లోకల్ గైడ్ చీఫ్ ఎడిటర్ రామ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చింత యాదయ్య బైరు సైదులు గౌడ్ శాలువాతో సన్మానించడం జరిగింది సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్ మన వేదిక గ్లోబల్ వాయిస్ సంపాదకులు ఐ వి ఎఫ్ తెలంగాణ శాఖ మీడియా కమిటీ చైర్మన్ సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర గౌరవ సలహాదారులు జిల్లా ఆర్య వైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ కోటగిరి దైవ దినమ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు వారు 77 వసంతాలు పూర్తిచేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు వారు నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో జీవించాలని వివిధ సంఘాల నాయకులు జర్నలిస్టు శాలువాతో సన్మానించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగస్టు 29( లోకల్ గైడ్):నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల ఈ ప్రక్రియను వేగవంతం చేసి లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, రహదారులు వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పేద ప్రజలకు సకాలంలో ఇండ్లు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు సురేందర్ (రాజేంద్రనగర్), మల్లయ్య (అత్తాపూర్), లక్ష్మారెడ్డి (నార్సింగి), సుమన్ రావు (శంషాబాద్)లతో పాటు హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చెంబె నాయక్ అధికారులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణతో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలి

రూ. 95.50 లక్షల సుడా నిధులతో రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, ఆగస్టు- 29: లోకల్ గైడ్:నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షణతో నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 42వ డివిజన్‌లో రూ. 95.50 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి వర్యులు శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో చేపట్టి, పదికాలాల పాటు మన్నికగా ఉండే విధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల అమలులో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే పనులు మరింత నాణ్యతగా పూర్తవుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు.నగరంలో విశాలమైన రహదారులు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని మంత్రి పేర్కొన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న మంత్రి, పరిశుభ్రత వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సంతులాల్ పోడ్ స్టేజీ వద్ద బస్సులను ఆపాలని డిపో డిఎం కు మెమోరండం అందించిన ఉప సర్పంచ్ మట్ల కిషోర్

బస్సులు మన మన స్టేజి వద్ద ఆపడం లేదని ప్రజలు మా దృష్టికి తీసుకురాగానే వెంటనే డిపో డిఎం కు మెమోరండం అందించిన సర్పంచ్ ఊఉప సర్పంచ్

మా గ్రామ స్టేజి వద్ద పల్లె వెలుగు అలాగే ఎక్స్ప్రెస్ బస్సులు తప్పకుండా ఆపాలని డిమాండ్ చేస్తున్న గ్రామ సర్పంచ్ఊ ఉప సర్పంచ్




లోకల్ గైడ్ బయ్యారం న్యూస్ ఆగస్టు 29 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీ వాసులు మన గ్రామం దగ్గర బస్సులు ఆపట్లేదని మహిళలు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు మా దృష్టికి తీసుకురావడంతోని వెంటనే స్పందించి వారి యొక్క సలహా మేరకు ఈరోజు మహబూబాబాద్ జిల్లా డిపో డిఎం కలసి మా గ్రామ స్టేజి వద్ద బస్సులు ఆపాలని వారికి మెమోరండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మట్లకిషోర్ పిఎసిఎస్ డైరెక్టర్ చాగర్లమూడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తల అభిప్రాయంతోనే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక

### సంఘటన్ సృజన్ అభియాన్‌తో బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం

ఏఐసీసీ కార్యదర్శి పి.వి. మోహన్



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 29:జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎంపికలో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పి.వి. మోహన్ స్పష్టం చేశారు.కడ్తాల్ టోల్‌గేట్ సమీపంలోని ఓ గార్డెన్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత వ్యవహారాలు, డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు.సమావేశంలో పి.వి. మోహన్ మాట్లాడుతూ..



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే 'సంఘటన్ సృజన్ అభియాన్' ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజాసేవలో నైతికతతో పనిచేసే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేయడానికి క్షేత్రస్థాయి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీని గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పి.వి. మోహన్ పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తల సూచనలు, అభిప్రాయాలను సేకరించి అధిష్ఠానానికి నివేదిస్తామని తెలిపారు.సమావేశానికి హాజరైన ముఖ్య నాయకులుటీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాసరావు, టీపీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, అధికార ప్రతినిధి యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు చేగూరి వెంకటేష్, రఘురాములు, కార్యదర్శి రమణారెడ్డి పాల్గొన్నారు.అలాగే ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ సత్యనాయక్, పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్‌రెడ్డి, కాసు శ్రీనివాస్‌రెడ్డి, పోతుగంటి శంకర్ (కడ్తాల్), కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (ఆమనగల్), ఆమనగల్ టౌన్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి దశరథం, డీసీసీ నాయకులు అంజయ్య గుప్తా, నేనావత్ భీక్య నాయక్, లక్ష్మీపతి నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రవికాంత్ గౌడ్, దళపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### రాజేంద్రనగర్ బిజెపి పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, ఆగస్టు 29 (లోకల్ గైడ్): రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాజేంద్రనగర్ బిజెపి పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రాజేంద్రనగర్ పరిధిలోని హెచ్ ఎం సి శంషాబాద్ డివిజన్ చౌరస్తాలో రాష్ట్ర బిజెపి శాఖ చేపట్టిన పెళ్లిరోజు బకాయి బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి అధ్యక్షులు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్ష లో ఆయన పాల్గొని అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తు తో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల కోసం బిజెపి పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, శ్రీధర్, మల్లారెడ్డి, మమత, బొక్క బాల్రెడ్డి, వెంకటయ్య, మహేందర్, అంజన్ కుమార్, అభినవ్ గౌడ్, బతుకు శ్రీనివాస యాదవ్, మహేష్ యాదవ్, వంశీ యాదవ్, నీరుడు శేఖర్, పవన్ సాయి, నాగేష్, రవికాంత్, ఎస్ వెంకటేష్, సందీప్, జనార్ధన్, పాండు యాదవ్, వీరేందర్ బబ్లు, శ్రీకాంత్ రెడ్డి, మున్సిపాలిటీ డివిజన్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

### మన వేదిక జర్నలిస్ట్ కోటగిరి దైవదినమ్

# 77వ పుట్టినరోజు వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .మన వేదిక సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్ కోటగిరి దైవాదినమ్ 77వ పుట్టినరోజు సందర్భంగా లోకల్ గైడ్ చీఫ్ ఎడిటర్ రామ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చింత యాదయ్య , బైరు సైదులు గౌడ్ లు శాలువాతో సన్మానించారు . సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్ మన వేదిక గ్లోబల్ వాయిస్ సంపాదకులు ఐ వి ఎఫ్ తెలంగాణ శాఖ మీడియా కమిటీ చైర్మన్ సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర గౌరవ సలహాదారులు జిల్లా ఆర్య వైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కోటగిరి దైవ దినమ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు 77 వసంతాలు పూర్తిచేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో ఇవే మా హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు, వారు నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో జీవించాలని వివిధ సంఘాల నాయకులు జర్నలిస్టు శాలువాతో సన్మానించి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.

## నిజామాబాద్‌లో "ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్" స్థానిక కథలకు సినిమాటిక్ ఫ్రేమ్.

### నిజ జీవిత కథలకు కొత్త ప్రయాణం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 29: వ్యవస్థాపకుల విజయాలు, పోరాటాలు, ఆలోచనలను సినిమాటిక్ కథలుగా మలచేందుకు "ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆర్ ఏ ఎం పి (=ూవీు) పథకం కింద, సినిమాటికా ఎక్స్‌పో, సినికా క్రియేటర్స్ కౌన్సిల్, మీవీజు సహకారంతో నిజామాబాదు ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాల ఆడిటోరియం లో శనివారం ఈ వర్క్‌షాప్ జరిగింది. నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలు పాల్గొన్నాయి.సినిమా ఒక అవకాశంఫిల్మ్‌మేకింగ్, వి ఎఫ్ ఎక్స్ , యానిమేషన్, కంటెంట్ క్రియేషన్, స్టోరీటెల్లింగ్ రంగాల్లో అవకాశాలను యువతకు పరిచయం చేశారు. నిజ జీవిత కథలను గుర్తించి, వాటిని విజువల్ కథనాలుగా మలచే విధానాన్ని వివరించారు.స్థానిక కథే ప్రపంచ స్థాయి కథ కావచ్చు" -- పంజా శ్రావణ్‌సినికా క్రియేటర్స్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంజా శ్రావణ్ మాట్లాడుతూ, ప్రతి జిల్లాలోనూ ప్రపంచాన్ని ఆకట్టుకునే నిజ జీవిత కథలు ఉన్నాయని తెలిపారు."వ్యవస్థాపకుడి విజయంతో పాటు, ఆ విజయం వెనుక ఉన్న ఆలోచన, కష్టాలు, వైఫల్యాలు, పట్టుదలను కూడా కథగా చెప్పాలి. స్థానిక ప్రతిభతో అలాంటి కథలను సినిమాటిక్ రూపంలో ప్రజల ముందుకు తీసుకురావడమే 'ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్' లక్ష్యం" అని అన్నారు.క్రియేటివ్ రంగాలను ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి, ఫ్రీలాన్సింగ్, స్టార్టప్‌లకు అవకాశాలుగా చూడాలని యువతకు సూచించారు.యువతకు క్రియేటివ్ అవకాశాలువిద్యార్థులు, ఔత్సాహిక ఫిల్మ్‌మేకర్లు, రీల్‌మేకర్లు, కంటెంట్ క్రియేటర్లు, స్టార్టప్‌లు, మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.స్థానిక వ్యవస్థాపకతను సృజనాత్మక కథనాలతో అనుసంధానించిన ఈ కార్యక్రమం, రాంప్ లక్ష్యాలకు అనుగుణంగా క్రియేటివ్ ఎంఎస్ఇఎం ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసే ముందడుగుగా నిలిచింది.ఫ్రేమ్స్ ఆఫ్ ఫౌండర్స్ప్రతి జిల్లాకు ఒక కథ ఉంది.ప్రతి ప్రయాణం ఒక ఫ్రేమ్‌కు అర్హమైనది.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

### విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి క్రీడలు ఎంతో కీలకం:

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి విద్యతో పాటు క్రీడలు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ు+ుఔఖ=జీజ గురుకుల కళాశాలలో నిర్వహించిన వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం హాకీ దిగ్గజం, భారత క్రీడా చరిత్రలో చిరస్మరణీయ క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను స్మరించుకున్నారు.క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని కలెక్టర్ అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించడం, క్రమశిక్షణతో ముందుకు సాగడం, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించడం వంటి విలువలను క్రీడలు నేర్పుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకుని, అందుబాటులో ఉన్న క్రీడా వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు నిరంతర సాధనతో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు గురుకుల విద్యాసంస్థల్లో క్రీడలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అనంతరం కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ ప్యానెల్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థులకు నూతన పాఠశాల యూనిఫామ్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిల్, వైస్ ప్రిన్సిపాల్ యోగేష్ దీక్షిత్, అధ్యాపకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## : హియరింగ్ నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలి.

కలెక్టర్ భవేష్ మిశ్రా.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 29 :ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా హియరింగ్ నోటీసుల పంపిణీనీ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల పంపిణీ, హియరింగ్ అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. తప్పిదాలకు ఆస్కారం లేకుండా, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించేందుకు ఈ.ఆర్.ఓలు, సహాయ ఈ.ఆర్.ఓ లు బూత్ లెవెల్ అధికారులకు దిశా నిర్దేశం చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ




ముందుకెళుతున్నామని తెలిపారు. జిల్లాలో హియరింగ్ కోసం 4,32,401 నోటీసులు సిద్ధం చేశామని, 56,678 మందికి ఇప్పటికే నోటీసులు అందజేశామని అన్నారు. ఈ.ఆర్.ఓలు, సహాయ ఈ.ఆర్.ఓలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, హియరింగ్ ప్రక్రియను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. వీ.సీ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులకు సూచనలు చేశారు. నోటీసుల పంపిణీని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ గరిష్ట సంఖ్యలో నోటీసులను సంబంధిత ఓటర్లకు అందించి, తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పొందాలని సూచించారు.పోలింగ్ స్టేషన్ల వారీగా, మండలాల వారీగా ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షించాలని, పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసుల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

### అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఆదేశం



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 29ఓటర్ల జాబితా పరిశీలన, సవరణ, నోటీసుల జారీ, హియరింగ్ ప్రక్రియలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుంచి తొలగింపునకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)తో కలిసి పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గాల ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, ఎన్నికల విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్లకు జారీ చేసే నోటీసులను సంబంధిత వ్యక్తులకు మాత్రమే స్వయంగా అందజేయాలని సూచించారు. బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో చేపడుతున్న పనులను ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు తమ వివరణ ఇచ్చేందుకు, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించేందుకు ఏడు రోజుల గడువు ఇవ్వాలని తెలిపారు. హియరింగ్ తేదీ, సమయం తదితర వివరాలను ముందుగానే సంబంధిత ఓటర్లకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి లేదా ఆధార్ కార్డు సమర్పిస్తే సరిపోతుందనే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించినప్పటికీ నో-మ్యాపింగ్ జాబితాలో ఓటర్లు ఉండటానికి గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఇలాంటి కేసులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఓటర్ల జాబితాలో గుర్తించిన లోపాలు, నో-మ్యాపింగ్ వివరాలను ఎన్నికల నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పంచుకోవాలని తెలిపారు. మొత్తం ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, రెవెన్యూ, ఎన్నికల విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో గణేష్ ఉత్సవాల ముందస్తు సమన్వయ సమావేశం

నారాయణ్ అమిత్ ఐఏఎస్

జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి జోన్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను, నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా నిర్వహించేందుకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి ముందస్తు సమన్వయ సమావేశం జరిగింది. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో (జవీజ), పోలీస్, ట్రాఫిక్, హైడ్రా (న్ణ=ూూ), నీటిపారుదల శాఖ (×తీతీఅస్త్రుఅశీఅ), విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి (=ఒదీ), జలమండలి (ఝ్వతీ ఔశీతీఎం) తదితర అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే గణేష్ ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, అన్ని శాఖలు ఒకరికొకరు పూర్తి స్థాయిలో సహకరించుకుంటూ ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

### సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు, శాఖల వారీగా బాధ్యతలు:

శాంతిభద్రతలు ఱ ట్రాఫిక్ నియంత్రణ: ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి భద్రతా చర్యలు చేపట్టనుంది. నిమజ్జన ఊరేగింపుల రూట్లలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. చెరువుల పరిరక్షణ ఱ నిమజ్జన ఏర్పాట్లు: హైడ్రా (న్ణ=ూూ) మరియు నీటిపారుదల శాఖలు సంయుక్తంగా నిమజ్జన చెరువుల వద్ద తగిన చర్యలు చేపట్టాలి. చెరువుల పర్యావరణం దెబ్బతినకుండా చూస్తూనే, భక్తులకు నిమజ్జనానికి ఇబ్బంది లేకుండా క్రేన్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రహదారుల మరమ్మతులు: ఆర్ అండ్ బి (=ఒదీ) మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగాలు గణేష్ విగ్రహాల ఊరేగింపు సాగే ప్రధాన రహదారులలోని గుంతలను వెంటనే పూడ్చివేయాలని, అవసరమైన చోట రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా: నవరాత్రి ఉత్సవాల పొడవునా మరియు నిమజ్జనం రోజున ఎక్కడా విద్యుత్ అంతరాయం కలగకుండా చూసేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లను, అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచనుంది. కరెంట్ వైర్లను సరిచేయాలని స్పష్టం చేశారు. తాగునీరు ఱ పారిశుద్ధ్యం: జలమండలి (ఝ్వతీ ఔశీతీఎం) ఆధ్వర్యంలో ఉత్సవాల పరిసర ప్రాంతాలలో, నిమజ్జన ఘాట్ల వద్ద నిరంతర తాగునీటి సరఫరా చేయనున్నారు. అలాగే జిఎంసి పారిశుద్ధ్య విభాగం నిరంతరం చెత్తను తొలగిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచనుంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్యావరణహిత మట్టి వినాయకులను పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఉత్సవ కమిటీలకు అధికారులు పిలుపునిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్క అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని సర్కిల ఉప కమిషనర్లు మరియు ఉన్నత అధికారులు పాల్గొన్నారు

## నారాయణ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు







ఖమ్మం,ఆగస్ట,29: లోకల్ గైడ్:ఖమ్మం : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నారాయణ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి . ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాష యొక్క గొప్పతనం , ప్రాచీనత మరియు సాహిత్య వైభవాన్ని ప్రతిబింబించే ప్రసంగాలు , పద్య పఠనాలు , వ్యాస రచన , వక్తృత్వ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు . పాఠశాల ప్రిన్సిపాల్ జి నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష మన సంస్కృతికి , సంప్రదాయాలకు ప్రతీక అని , ప్రతి విద్యార్థి మాతృభాష పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు . ప్రముఖ భాషా సంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు . విద్యార్థులు తెలుగు భాష ప్రాముఖ్యతను తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా , ఉపాధ్యాయులు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలుగు భాష పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు .

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# నీట్ పీజీ పరీక్ష కేంద్రాం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు

## పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత,ఐ.పి.ఎస్




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(లోకల్ గైడ్ న్యూస్)వరంగల్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించే నీట్ పీజీ-2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ శ్వేత ఐపిఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# నేతన్నకు చేయూత నివ్వాలి అఖిలపక్ష నాయకులు డిమాండ్



నారాయణపేట ఆగస్టు 29: చేనేత కార్మికులకు సొసైటీ లో సభ్యత్వం , పొదుపు, నేతన్న బీమా పథకం తదితరాలను చేనేత కార్మికులకు అమలు చేసి నేతన్నకు చేయితనంది వ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బాల్ రామ్, చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకు లు కెంచి నారాయణబి ఎస్ పి నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు అశోక్ డిమాండ్ చేశారు. శనివారం రోజు నారాయ ణపేట పట్టణంలో ఇంటిం టి ప్రచారం వీధి వీధి పర్యా టన అఖిలపక్ష పార్టీల అధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులను సంద ర్శించి మాట్లాడారు.సొంత ఇల్లు లేక, పింఛన్లు అందక చేనేత సొసైటీల వల్ల తమ కు ఎలాంటి లాభం లేక అనేక ఇబ్బందులకు గుర వుతున్నారని మారో వైపు చెంత సొసైటీ లను ఉప యోగించుకొని కోట్ల అక్రమ లావాదేవిలు జరుపుతు తమ స్వార్థ ప్రయోజనాలు నేరవేర్చుకుంటున్నారని అన్నారు.2009 నుంచి 2026 సంవత్సరం వరకు 51 కోట్ల అక్రమ లావాదే విలుజరిపారన్నారు.కార్మికుల నుండి ఒక్క నులిపోగు కూడా కొనుగోలు చేయ కుండ ఇన్ని కోట్ల లావాదే విలు ఎలా జరిగియన్నా రు.ఇందులో జౌళి శాఖ అధికారుల పాత్ర ఉంద న్నారు.సొసైటీ లలో జరు గుతున్న అక్రమ లావా దేవిలు, అవినీతిపై జరిగే ఉద్యమములో చేనేత కార్మికులు కల్సిరవాల న్నారు.చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 9న జరిగే కలెక్టరేట్ ధర్నాకు నేతన్న లు అధిక సంఖ్యలో కదిలి రావాలని కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో మధర్ తెరిస సొసైటీ అధ్యక్షులు యుసూఫ్ తాజ్ ,చేనేత కార్మిక సంఘం పట్టణ నాయకులు తుల్జారాం ,హౌజీ, శ్రీకాంత్ సిపిఎం జిల్లా నాయకులు కే కాశప్ప, నరహరి, మదర్ హుస్సేన్ సోఫీ, తెలుగుదే శం నాయకులు యాబన్న చౌదరి , వద్ది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది- బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ.

## హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో "ఫీజు బకాయి - బీజేపీ లడాయి" నిరసన దీక్ష



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు29(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, రాష్ట్రవ్యాప్తంగా బకాయి పడ్డ రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ను వెంటనే విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హనుమకొండ లో నిరసన దీక్ష చేపట్టారు.ఈ నిరసన దీక్షను బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు లతో కలిసి ప్రారంభించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకురాలు రావు పద్మ మాట్లాడుతూ రోజువారీ కూలి పనులు చేసుకునేవారు, ఆటో డ్రైవర్ల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలనే ఉన్నతాశయంతో తెచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంపూర్ణంగా నీరుగారుస్తోందని విమర్శించారు. ప్రభుత్వం దాదాపు రూ. 15,000 కోట్ల బకాయిలను చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, దీనివల్ల వేలాది మంది విద్యార్థులు చేతికి వచ్చిన ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాల బకాయిలతో తమకు సంబంధం లేదనడం ముఖ్యమంత్రి అజ్ఞానానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా విద్యార్థుల భవిష్యత్తు గురించి గొప్పలు చెప్పే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రోడ్డున పడ్డ విద్యార్థుల గోడును తక్షణమే వినాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు, విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పూర్తి న్యాయం చేయాలని, నిలిపివేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల తరఫున బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వాజేడు లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్.



వాజేడు,లోకల్ గైడ్ ప్రతినిధి :- ములుగు జిల్లా లోని వాజేడు జెడ్ పి హెచ్ ఎస్ నాగారంలో జరిగిన వాజేడు,ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, వెంకటాపురం, మంగపేట, మండల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.జడ్పీహెచ్ఎస్ వాజేడు నాగారం ప్రధానోపాధ్యాయులు కోయం ఆనందరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కాంప్లెక్స్ మీటింగుకు ఏ ఎమ్ ఓ శ్యాంసుందర్ రెడ్డి సందర్శించి ఉపాధ్యాయులందరూ ఎల్ ఐ పి (లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ ) ఖచ్చితమైన విధానంతో ఇంప్లిమెంట్ చేయాలని పి జి ఐ ఇండికేటర్లను ప్రతి ఉపాధ్యాయులు తెలుసుకొని దాని సులభతరంతో విద్యార్థులందరికీ బోధించే విధంగా సిద్ధం చేసుకోవాలని మరియు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ఏ విధంగా నింపాలో ఉపాధ్యాయులు అందరూ తెలుసుకోవాలని కోరారు , 2027- 28 విద్యా సంవత్సరంలో జరిగే న్యాస్ ఎగ్జామ్లో కూడా తెలంగాణ మరియు ములుగు జిల్లాలను కూడా మంచి స్థానంలో నిలబెట్టే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడు పైన ఉందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు మండల ఎంఈఓ పాల్గొని ఉపాధ్యాయులు అందరూ తమ శక్తికి మించి పని చేయాలని. ఇది మన బాధ్యత అని ప్రతి పిల్లవాడి యొక్క సామర్థ్యాలను వెలికి తీసి అభ్యసన సామర్థ్యం సాధించేవరకు ప్రయత్నాలు చేయాలని అయన అన్నారు. ఈ కాంప్లెక్స్ మీటింగులో ఆర్ పి లుగా నునవత్ శ్రీకాంత్ మరియు ఎమ్ . నాగేశ్వరావు ఇద్దరు కూడా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు,ఉన్న ఇండికేటర్లను మరియు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను మరియు ప్రతి ఒక్కరు కూడా టీచింగ్ డైరీ, లెసన్ ప్లాన్స్ ఇయర్ ప్లాన్నను తప్పనిసరిగా రాయాలని అనే చెప్పడం జరిగింది. ఈ కాంప్లెక్స్ మీటింగు ఏ ఎమ్ ఓ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎమ్ ఈ ఓ వెంకటేశ్వర్లు , జడ్.పి.హెచ్.ఎస్ రాజు నగరం హెచ్ఎం సోయం ఆనందరావు,ఆర్ పి లు నునావత్ శ్రీకాంత్ మరియు ఎమ్.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలి

## క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




లోకల్ గైడ్/ సంగారెడ్డి :ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.నోటీసులు అందజేసిన అనంతరం తప్పనిసరిగా అక్నాలెడ్జ్మెంట్ పొందాలని సూచించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై శనివారం ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాల వారీగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల పంపిణీ, హియరింగ్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు బూత్ లెవల్ అధికారులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేస్తూ, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సంగారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీత, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరిస్తూ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నామని సీఈఓ కు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నియోజకవర్గాల వారీగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. నోటీసుల పంపిణీని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని మరింత వేగవంతం చేయాలని ఈఆర్ఓలను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ గరిష్ట సంఖ్యలో నోటీసులను సంబంధిత ఓటర్లకు అందజేసి, తప్పనిసరిగా అక్నాలెడ్జ్మెంట్ పొందాలని సూచించారు.పోలింగ్ స్టేషన్ వారీగా, మండలాల వారీగా ప్రతిరోజూ నోటీసుల పంపిణీ పురోగతిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నోటీసుల పంపిణీ పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసుల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంగీత, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## సాధించిన డిమాండ్ల శ్వేత పత్రం విడుదల చేయాలి...

**బెల్లంపల్లి (లోకల్ గైడ్)31డిమాండ్లలో పరిష్కారానికి ఒప్పుకున్న 24సమస్యలు ఏమిటి,గతంలో**




**అమలైనవి,ఒప్పుకున్న అంశాలను ఇప్పుడు పోరాటం చేసి సాధించామని చెప్పుకోవడం సిగ్గుచేటు అని,ఇప్పుడు సాధించింది ఏమిటో కార్మిక వర్గానికి స్పష్టంగా తెలియపరచి,ఎఐటియుసి శ్వేత పత్రం విడుదల చేయాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతుఅసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చల పూర్తి వివరాలు వెల్లడించాలి అని అన్నారు.సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ 31డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చి పోరాటానికి సిద్ధమైన నేపథ్యంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ హైదరాబాబాద్ సమక్షంలో యాజమాన్యంతో చర్చలు జరిగాయని,అందులో 24 సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని తాజాగా వార్తలు వెలువడ్డాయి.అయితే అసలు 31డిమాండ్లు ఏమిటి వాటిలో ఏ 24 సమస్యలకు పరిష్కారం లభించింది,మిగిలిన 7డిమాండ్లు ఏమిటి అనే కీలక వివరాలు మాత్రం ఇప్పటికీ కార్మికులకు తెలియకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అన్నారు.కార్మికుల సమస్యలపై చర్చలు జరిగాయని చెప్పడం మాత్రమే సరిపోదని,ఏ సమస్యపై ఎలాంటి ప్రతిపాదన చేశారో,యాజమాన్యం దేనికి అంగీకరించిందో,ఎప్పుడు అమలు చేస్తామన్న హామీ ఇచ్చిందో పూర్తి వివరాలను కార్మికుల ముందుంచాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో నాయకులు మని రామ్ సింగ్,పోషమల్లు,అంబాల మహేందర్,గజ్జె దుర్గయ్య,కైదల మధునయ్య తదితరులు పాల్గొన్నారు.**

# ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్)పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు కార్యాచరణ రూపొందించాలి.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



లోకల్ గైడ్/ సంగారెడ్డి :జిల్లాలో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి విద్యార్థిలో నిర్దేశిత అభ్యసన సామర్థ్యాలు సాధించేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ సమీక్ష సమావేశంలో , ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు, విద్యార్థుల అభ్యసన స్థాయిలు, పాఠశాలల పనితీరు, మూల్యాంకన ఫలితాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థుల ప్రస్తుత అభ్యసన స్థాయి అంచనా ఫలితాల ఆధారంగా మెరుగైన విద్యను అందించాలని పేర్కొన్నారు.జిల్లా లో మొత్తం 254 ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి, కాంపిటీంట్ పాఠశాలలో ఉన్నాయని అందులో చదువుతున్న విద్యార్థులందరికీ ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటీన్సీర్ రావాలని వచ్చే విధంగా సూపర్వైజింగ్ చేయాలని సూచించారు.ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి ఫౌండేషనల్ లీడర్ సి అండ్ న్యూమరాసి కాంపిటీన్సీర్ తగ్గట్టు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.మూల్యాంకన ఫలితాల ఆధారంగా విద్యార్థులలో ఉన్న అభ్యసన లోపాలను గుర్తించి, వాటి నివారణకు లోప నివారణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాల్లో ప్రాథమిక సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి మండలంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు ఆకస్మిక మూల్యాంకనం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం,ఎఫ్ ఎల్ ఎన్,కి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.పాఠశాల లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి స్థాయికి అనుగుణంగా బోధనా పద్ధతులను అనుసరించి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చాలని సూచించారు. విద్యార్థులలో చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.పాఠశాలల్లో లక్ష్య నిర్ధారణ పోస్టర్లు ఏర్పాటు చేసి, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత పర్యవేక్షణ బృందాలు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి ఎఫ్ఎల్ఎన్ అమలును పరిశీలించాలని సూచించారు.ప్రతి పాఠశాలలో విద్యార్థుల విషయాల వారీ సామర్థ్యాలు, సాధించిన ఫలితాలు, అభ్యసన లోపాలు గుర్తించి, తక్కువ స్థాయి ఫలితాలు ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించాలని సూచించారు.తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా తల్లిదండ్రులకు కూడా ఎఫ్ఎల్ఎన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, విద్యార్థుల అభ్యసన పురోగతిని తల్లిదండ్రులతో పంచుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి అవసరమైన ప్రాథమిక సామర్థ్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా విద్యాశాఖ అధికారిణి రోహిణి, జిల్లా సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్ బాలయ్య, విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత పర్యవేక్షణ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# : పోలీస్ అధికారుల సంఘశీ ఎన్నికల ఫలితాలు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.. లోకల్ గైడ్ . పోలీసు అధికారుల సంఘం ఎన్నికల్లో నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ సంబంధించిన ముగ్గురు ప్రతినిధులు విజయ ఢంక మోగించారు... నల్గొండ టూ టౌన్ సర్కిల్ పరిధిలో ఉన్న రెండు ప్రతినిధులను రూరల్ పోలీస్ స్టేషన్ చెందిన పెరుమళ్ల జానకిరాములు(26)మొదటి ప్రతినిధిగా, చిక్కుళ్ళ యాదయ్య(24) రెండవ ప్రతినిధిగా గెలుపొందారు. మహిళా కోటాలో రేవతి విజయం సాధించారు.. మహిళ పోలీస్ స్టేషన్లో సట్టు సైదులు(ప్యానల్ అధ్యక్షుడు), శీఅవ్ శీఘఅలో సత్యనారాయణ, ట్రాఫిక్ బి.పరమేష్ విజయం సాధించారు....

# టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీగా పుల్లూరి మోహన్ రావు....



బెల్లంపల్లి (లోకల్ గైడ్) బెల్లంపల్లి సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్‌లో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీగా పుల్లూరి మోహన్ రావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఫిట్ సెక్రటరీని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శనివారం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫిట్ సెక్రటరీ మాట్లాడుతు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి,వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.కార్మికుల సమస్యల పట్ల నిరంతరం అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# ఎస్పీ గారు అటెన్షన్ ప్లీజ్! అశ్వారావుపేటలో అసాంఘిక రాజ్యమా? అధికారుల నిఘా వైఫల్యమా?

టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగేవరకు స్థానిక యంత్రాంగం నిద్రపోతోందా?

పేకాట, ఇసుక, మట్టి మాఫియాల అడ్డాగా సరిహద్దు మండలం!

ప్రశ్నల వర్షం కురిపిస్తున్న ప్రజలు!



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటరాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు డ్రగ్స్, జూదం, మద్యం వంటి మహమ్మారులను కూకటివేళ్ల సహా పెకిలించాలని ఆదేశాలు జారీ చేస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న భారీ పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1,22,310 నగదు, 2 కార్లు, 16 ద్విచక్ర వాహనాలు, 16 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని ఎస్ఐ టి. యయాతి రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించినప్పటికీ, స్థానిక ప్రజల్లో మాత్రం వ్యవస్థ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహ జ్వాలలు రగిలిస్తోంది.

## నిఘా వ్యవస్థ గాడి తప్పిందా?స్థానిక పోలీసులకు తెలియదా?

అంత పెద్ద ఎత్తున, కార్లు, బైకులతో అటవీ ప్రాంతంలో పేకాట స్థావరం నడుస్తుంటే జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు వచ్చేవరకు స్థానిక నిఘా ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోంది? అనేది ఇప్పుడు అసలైన ప్రశ్న. దట్టమైన అటవీ ప్రాంతంలో దర్జాగా స్థావరాలు ఏర్పాటు చేసుకునేంత ధైర్యం వారికి ఎలా వచ్చింది? అధికార యంత్రాంగంలో ఎవరి కనుసన్నల్లో ఈ జూద క్రీడలు సాగుతున్నాయి? పట్టుబడిన లెక్కలకు, క్షేత్రస్థాయిలో చేతులు మారిన అసలు మొత్తానికి పొంతన ఉంటోందా? లేక తెరవెనుక అసలు కథానాయకులను తప్పించి కేవలం తొత్తులను మాత్రమే తెరపైకి తెస్తున్నారా? అంటూ స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

## మాఫియాల ముఠాకు అడ్డాగా సరిహద్దు!

అశ్వారావుపేట మండలంలో కేవలం పేకాట మాత్రమే కాదు. వరుస అక్రమాలు నిరాటంకంగా సాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ?ఇసుక, మట్టి మాఫియా ప్రకృతి వనరులను నిలువునా దోచుకుంటున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న వైనం కనిపిస్తుందని, కోడిపందాలు, గుట్కా వ్యాపారం, నిషేధిత గుట్కాలు, అక్రమ కోడిపందాలు యథేచ్ఛగా సాగుతున్నా మొక్కుబడి తనిఖీలే దిక్కవుతున్నాయని,

దొంగనోట్ల దందా, సరిహద్దుల గుండా సాగే అసాంఘిక కార్యకలాపాలపై పూర్తిస్థాయి ఉక్కుపాదం లోపించిందని, తూతూమంత్రపు దాడులు, రాజీ మార్గాలతో సరిపెట్టడం వల్లే నేరస్తులకు భయం లేకుండా పోతోందని ప్రజలు మండిపడుతున్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి విధుల్లో చేరిన అధికారులు కొందరు అక్రమార్కులతో చేతులు కలపడం వల్లే నిత్యం ఏసీబీ దాడుల్లో అధికారులు పట్టుబడుతున్నా తీరు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, అశ్వారావుపేటను అసాంఘిక శక్తుల రహిత ప్రాంతంగా మార్చాలంటే ఉన్నతాధికారులు లోతైన విచారణ జరపాలని, క్షేత్రస్థాయి అధికారుల చిత్తశుద్ధిని పరీక్షించి, అక్రమార్కులకు కొమ్ముకాసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి నివాసంలో సత్యనారాయణ వ్రతం



లోకల్ గైడ్ /సంగారెడ్డి :మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి నివాసంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం కొండల్ రెడ్డి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరేష్, కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, స్థానిక నాయకులు, పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అశోక్ నగర్ కు చెందినభూపల్లి రాజేశ్వరరావు శ్రీధర్ ల మాతృమూర్తి (83)శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు.నేత్రదానం చేయడంతో మరొకరికి చూపు లభిస్తుందనే సదుద్దేశంతో కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు.తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నేత్రదానం ఎంత గొప్పదో మరొకరికి చూపులు ఇవ్వడం సమాజంలో ఎంతో గొప్ప విషయం తెలియజేయడంతో,ఎంతో బాధలో ఉన్నప్పటికీ వారు నేత్రదానానికి అంగీకరించడంతో గోదావరిఖని నుండి ఐ బ్యాంక్ ప్రతినిధి ప్రదీప్ ను పిలిపించి నేత్రదానం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రామన్న,రమేష్,రాజేశం,లింగయ్య,శ్రీనివాసరాజు,కుటుంబ సభ్యులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెటరన్ క్రీడాకారునికి ఘన సన్మానం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ కు చెందిన సీనియర్ వెటరన్ క్రీడాకారుడు అయ్యోరి కిష్టయ్యను సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన వివిధ క్రీడా పోటీలలో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో ఎన్నో బహుమతులు అందుకొని సింగరేణికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని,అదేవిధంగా 89సంవత్సరాల వయసులో కూడా సీనియర్ వెటరన్ క్రీడాకారునిగా వివిధ సంస్థలు నిర్వహిస్తున్న జాతీయ అంతర్జాతీయ ఈవెంట్లలో పరుగు పందెం,జావలిన్ త్రో,షాట్ పుట్ తదితర క్రీడలలో ఆయన పాల్గొని అనేక బహుమతులు సాధించడం నేటి యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు.క్రీడల పట్ల తనకున్న మక్కువను కొనసాగిస్తు వయస్సును కూడా లెక్కచేయకుండా సీనియర్ క్రీడాకారునిగా పలు క్రీడల్లో పాల్గొని అనేక పతకాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఆయన స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు స్ఫూర్తి పొంది మన జిల్లా,రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య,జిల్లా గౌరవ అధ్యక్షులు రాజ్కుండి రాజన్న,జిల్లా ఉపాధ్యక్షులు అల్లేయిన గంగయ్య,బార్ల జ్ఞాని,సదాశివ్,ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య,సలహాదారుడు పెట్టం లక్ష్మణ్,అంజయ్య,నాయకులు ముత్తరి,రాజన్న, గౌడ్,కాటం లక్ష్మణ్,హనుమంద్ల బుచ్చయ్య, పోతరాజుల చంద్రయ్య,లక్ష్మీనారాయణ,చుంచు గురువయ్య,రాంబ్రహ్మం,ఇరుకుల జనార్ధన్,అన్నం శంకర్,గోపతి లక్ష్మణ్,కడిదర్ల రాజేశం,సర్వేశ్వర రావు,పేరాల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వెంటిలేటర్ అంబులెన్స్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)లక్షెట్టిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వెంటిలేటర్ అంబులెన్స్ సేవలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను మెరుగైన వైద్యం అందించే ఆసుపత్రికి సురక్షితంగా తరలించేందుకు ఈ వెంటిలేటర్ అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.పేద,సామాన్య ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ప్రజల ఆరోగ్య భద్రతకు మరింత భరోసా కల్పిస్తుందని తెలిపారు.అనంతరం ఆసుపత్రిని సందర్శించి,వైద్యులతో మాట్లాడి పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రతిమ ఇన్స్టిట్యూట్ సీఈఓ రామచందర్రావు,ప్రతిమ హాస్పిటల్ క్రిటికల్ కేర్ డాక్టర్ ప్రవీణ్,లక్షెట్టిపేట్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్,లక్షెట్టిపేట్ మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్,మంచిర్యాల జిల్లా ఆర్ టి ఎ సభ్యులు అంకతి శ్రీనివాస్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి,వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి,మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు,లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ,మండల అధ్యక్షులు,సర్పంచ్ నలిమెల రాజు,సింగిల్ విండో చైర్మన్లు నాగభూషణం,ముత్యాల శ్రీనివాస్,దేవేందర్ రెడ్డి,జిల్లా ఆర్ టి ఎ సభ్యులు గడ్డం త్రిమూర్తి,జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు,కార్పొరేటర్లు,కౌన్సిలర్లు, సర్పంచ్లు,ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సింగిల్ విండో డైరెక్టర్లు,మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి
## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈఆర్ఓ లు,ఎఈఆర్ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ,పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని,ఫిర్యాదులు,అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని,సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి,పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని,నోటీసులు అందజేసిన రోజు నుండి 7రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు.అనామలీస్,నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని,సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్,అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు,ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు.క్లెయిమ్స్,అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని,ప్రక్రియలో పారదర్శకత,జవాబుదారీతనం పాటిస్తు నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు.ప్రక్రియ కొరకు నియమించిన ఎఈఆర్ఓ లకు అవసరమైన శిక్షణ అందించాలని,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతు జిల్లాలో అనామోలీస్,మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి1లక్ష 70వేల 967నోటీసుల జనరేట్ చేయబడి 32వేల183 నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించినట్లు తెలిపారు.394నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్,అన్ని మండలాల తహసిల్దార్లు,ఎన్నికల సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండలంలో మోడల్ సోలార్ విలేజ్ పనులపై సమీక్ష



బోనకల్లు: లోకల్ గైడ్ బోనకల్ మండలంలో చేపడుతున్న మోడల్ సోలార్ విలేజ్ పనులు మరియు సోలార్ మీటర్ల ఏర్పాటుపై టీజీఎన్‌పీడీసీఎల్ ఖమ్మం సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి సమీక్షా సమావేశం నిర్వహించారు.బోనకల్ : సబ్–డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంబంధిత పనులను చేపడుతున్న సబ్–ఇంజనీర్లు మరియు కాంట్రాక్టర్లతో పనుల పురోగతి, సోలార్ మీటర్ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ సూచించారు. క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మధిర డివిజనల్ ఇంజనీర్ శ్రీ బి. శ్రీనివాసరావు, బోనకల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ వై.వి. ఆనంద్, సంబంధిత సబ్–ఇంజనీర్లు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## బిఆర్ అంబెడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసే వారు దేశ ద్రోహులే...

### పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక




బెల్లంపల్లి (లోకల్ గైడ్)వర(హమరా)ప్రసాద్ అనే వ్యక్తి అతని వెనుకుండి నడిపిస్తున్న వ్యక్తులు అంబేద్కర్ పై,భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక సభ్యులు తీవ్రంగా ఖండించారు.బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంబేద్కర్ ఒక కల్పిత నాయకుడు అంటు అసత్య ప్రచారం చేస్తు అంబేద్కర్ పై కల్పిత పుస్తకాన్ని తేవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని,ఈ ప్రయత్నాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూన్నామని అన్నారు.ప్రపంచ దేశాలలో అంబేద్కర్ ను గౌరవిస్తు ఆయన పుట్టిన రోజును ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా ప్రకటిస్తు కోలంబో యూనివర్సిటీ,యునేస్కో కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహాలు పెట్టి గౌరవిస్తే,మన దేశంలో ఇంకా సింబల్ ఆప్ క్యాస్ట్ గానే చూస్తున్న ఈ మనువాదులు చర్యలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.భారత దేశంలో అంబేద్కర్ పేరు,భారత రాజ్యాంగాన్ని లేకుండా చేసే కుట్రలను ఖండిస్తు అంబేద్కర్ కల్పిత నాయకుడంటు విష ప్రచారం చేస్తున్న హమరా ప్రసాద్ ని తన వెనుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో అంబేద్కర్ పై ఎవరు అనుచిత వ్యాఖ్యలు చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్,ప్రచార కార్యదర్శి చంద్రమౌళి,మాజీ కౌన్సిలర్ ఎల్తూరు శంకర్,ముఖ్య సలహాదారులు వేల్పుల కనకయ్య,ఉపాధ్యక్షులు దుబాసి రవి,ప్రచార కార్యదర్శి జంజర్ల రవిరాజ్ సంయుక్త కార్యదర్శి ఉండ్రాల రవి,సంఘ నాయకులు రాసాకొండ ప్రసాద్,జంగం,చరణ్,కన్నూరి సమ్మయ్య,సుద్దాల నర్సయ్య,ప్రకాష్,ఉండ్రాళ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గం లో పర్యటన



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నకిరేకల్ నియోజకవర్గంకు సెప్టెంబర్ 05వ తేదీన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు .ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించడంతో పాటు, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నకిరేకల్ పట్టణం మినీ స్టేడియంలో నియోజకవర్గ స్థాయి భారీ బహిరంగ సభ ఉంటుంది , కాబట్టి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని మండలాల ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ పర్యటన నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుందని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా కీలక అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ పారామీటర్ల అమలులో నల్లగొండ జిల్లా పోలీస్ ఉత్తమ ప్రతిభ .

### 8 అంశాల్లో సమగ్ర పనితీరుతో క్లస్టర్-3లో నల్లగొండకు అగ్రస్థానం ..




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.రాష్ట్రస్థాయిలో క్రైమ్ పారామీటర్ల అమలు, పోలీస్ శాఖ పనితీరుకు సంబంధించి నిర్వహించిన సమీక్షలో నల్లగొండ జిల్లా ఉత్తమ ప్రతిభ కనబరిచింది. రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్ల పనితీరును సమీక్షించిన అధికారులు, 8 కీలక అంశాల్లో సమగ్ర పనితీరు ఆధారంగా నల్లగొండ జిల్లాను క్లస్టర్-3లో అగ్రస్థానంలో నిలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి డీజీపీ సీవీ ఆనంద్ శనివారం ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సమష్టి కృషి, అంకితభావంతో ఉత్తమ ఫలితాలు సాధించడంపై డీజీపీ ప్రశంసలు తెలిపారు..ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, అన్ని రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీజీపీ సీవీ ఆనంద్ జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ సాధించిన ఈ విజయంపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఘనతకు కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి బృందాలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## షాదీఖానా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ

### నూతన కమిటీ సభ్యుల మర్యాదపూర్వక భేటీ -- మండల మైనార్టీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



కారేపల్లి : లోకల్ గైడ్ న్యూస్, ఆగష్టు 29 : సింగరేణి షాదీఖానాకు నూతన కమిటీని నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కమిటీ సభ్యులు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని మైనార్టీలకు సంబంధించిన పలు సమస్యలతో పాటు షాదీఖానా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మైనార్టీ వర్గాల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను వివరించడంతో పాటు షాదీఖానాలో అవసరమైన మౌలిక వసతులు, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ ఎండి యాకూబ్ అలీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ కోఆప్షన్ అధ్యక్షులు ఎండి హనీఫ్, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేరు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షఫీ, జానీ బాయ్, ఖదీర్, భీముడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి
## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో సింగరేణిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం



కారేపల్లి : లోకల్ గైడ్ న్యూస్, ఆగష్టు 29 : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో కష్టపడి పనిచేయాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసినప్పుడే గ్రామస్థాయి నుంచి పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఇమ్మడి తిరుపతిరావు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు రామ్మూర్తి, గూగులోతు రవి నాయక్, దుగ్గినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గుట్టుచప్పుడు కాకుండా టేకు చెట్ల నరికివేత.. అటవీశాఖ విచారణ

### 30 టేకు చెట్లు నరికివేశారని ఫిర్యాదు.. నరికివేత ప్రాంతాన్ని పరిశీలించిన టాస్క్‌ఫోర్స్ అధికారులు



కారేపల్లి : లోకల్ గైడ్, ఆగస్టు 29 : సింగరేణి మండల కేంద్రంలోని పట్టా భూమిలో గుట్టుచప్పుడు కాకుండా టేకు చెట్ల నరికివేతపై అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ అధికారులు శనివారం విచారణ చేపట్టారు. కారేపల్లి గ్రామానికి చెందిన మన్నేపల్లి జయ తన పట్టా భూమిలో ఉన్న సుమారు 30 టేకు చెట్లను కారేపల్లికి చెందిన ఓ కలప వ్యాపారి నరికివేశాడని జిల్లా ఫారెస్ట్ అధికారికి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు డీఎఫ్ఓ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ డీఆర్ఓ ఏ.నాగమణి ఆధ్వర్యంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.ఏడుకొండలు, బీట్ ఆఫీసర్ ఆర్.ప్రసాద్, స్థానిక బీట్ అధికారులు బి.రవి, శ్రీకాంత్ నరికివేత జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. చెట్ల నరికివేతకు సంబంధించిన వివరాలను అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫిర్యాదుదారు నుంచి వివరాలు సేకరించింది. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి, విచారణ నివేదికను డీఎఫ్ఓకు అందజేయనున్నట్లు టాస్క్‌ఫోర్స్ డీఆర్ఓ ఏ.నాగమణి తెలిపారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\